UDYAM-TS-02-0308842 www.prathighatana.com

# ప్రతిఘటన

తెలుగు దిన పత్రిక జనం కోసం...

హైదరాబాద్ సంపుటి : 1 సంచిక : 31 పేజీలు : 8 గురువారం 26 ఫిబ్రవరి 2026 వెల : 4/-



## నల్లగొండలో రూ.193 కోట్ల సీఎంఆర్ స్కామ్

- కేసులు పెట్టి చేతులు దులుపుకున్న అధికారులు
- బియ్యాన్ని కాకినాడ పోర్టులో అమ్ముకున్న మిల్లరు
- పౌర సరఫరాల శాఖ మంత్రి సొంత జిల్లాలోనే మోసం
- అయినా మౌనం వహిస్తున్న మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

ప్రతిఘటన, హైదరాబాద్

బ్యాంక్ లోను కొట్టు.. రైస్ మిల్లు పెట్టు.. కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) పట్టు.. అనే తరహాలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కొత్త తరహా స్కామ్ మొదలయ్యింది. పేరుకేమో బియ్యం బిల్లు.. ఆ పేరు మీద రూ.కోట్లలో స్కామ్ జరుగుతోంది. ఏటా మిల్లర్లు సీఎంఆర్ బియ్యాన్ని మెక్కేస్తున్నారు. ఆసియా ఖండంలోనే అత్యధికంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రైసు మిల్లులు ఉన్నాయి. అయితే ఆ - మిగతా3లో

# మీ మద్దతు ఎవరికి?

## హరీష్ రావుకా, కవితకా..?



- కల్వకుంట్ల కవిత అయితే 9 నొక్కండి
- హరీష్ రావు అయితే 4 నొక్కండి
- ఇద్దరికి కాదు అయితే 2 నొక్కండి
- సిద్దిపేటలో ఫోన్ కాల్స్ ద్వారా అభిప్రాయ సేకరణ
- బల్క్ కాల్స్‌తో కల్వకుంట్ల కవిత సర్వే?
- హరీష్ రావును తట్టుకోని నిలబడగలదా..?
- బీఆర్ఎస్ కంచుకోటలో కాలు మోపగలదా?
- 40 ఏళ్లుగా కేసీఆర్, హరీష్ రావుదే అధికారం
- కేసీఆర్ ఫ్యామిలీ నుంచే ఇద్దరు పోటీ చేస్తే ఓటర్లు ఏటు వైపు?
- కవిత కామెంట్స్‌తో అయోమయంలో సిద్దిపేట ప్రజలు

ప్రతిఘటన, హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధిపేట తన ఫస్ట్ ఛాయిస్ అని ప్రకటించి సంచలనం సృష్టించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత క్షేత్రస్థాయిలో సిద్ధిపేట నియోజకవర్గ ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకొనే ప్రయత్నం చేస్తున్నారా? అందుకు సిద్ధిపేట ప్రజల అభిప్రాయాలను సర్వే తరహాలో ఫోన్ కాల్స్ ద్వారా తెలుసుకుంటున్నారా? అంటే అవుననే సమాధానమే వస్తోంది. ఈ నెల 19 తేదీన సిద్ధిపేట నుంచే పోటీచేసే ఆలోచన ఉందని కవిత మీడియాలో చెప్పినా తరువాత ... సిద్ధిపేట నియోజకవర్గంలో మీరు కవితకు మద్దతిస్తారా? లేక హరీశ్‌రావుకు ఇస్తారా? అంటూ స్థానిక ప్రజలకు సర్వే తరహా బల్క్ ఫోన్ కాల్స్ రావడం సిద్ధిపేట చర్చనీయంగా మారింది. వివిధ వర్గాల ప్రజలకు ఈ తరహా కాల్స్ వస్తున్నాయి.

**కాల్ వస్తున్న విధానం**

నమస్కారం.. రాబోయే ఎన్నికల్లో సిద్ధిపేట ఎమ్మెల్యేగా శ్రీమతి కల్వకుంట్ల కవిత, హరీష్ రావు పోటీ చేస్తే... వీరిలో మీరు ఎవరికి మద్దతు ఇస్తారు. కల్వకుంట్ల కవిత అయితే - మిగతా3లో

## అనిల్ అంబానీకి ఈడీ షాక్

- పాలిహిల్‌లోని 'అబోద్' నివాసాన్ని జప్తు చేసిన ఈడీ
- రూ.3,716 కోట్ల విలువైన 17 అంతస్తుల భవనం సీజ్
- మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఈడీ కఠిన చర్యలు
- బ్యాంకు రుణాల మళ్లింపు కేసులో బిగుస్తున్న ఉచ్చు
- రూ.15,700 కోట్లకు చేరిన మొత్తం జప్తులు
- రిలయన్స్ ఇన్‌ఫ్రా నిధుల అక్రమ రవాణాపై దర్యాప్తు వేగవంతం
- జులైలో జరిగిన భారీ సోదాల అనంతరం కీలక నిర్ణయం



ప్రతిఘటన, నేషనల్ బ్యూరో:

ముంబైలోని అత్యంత ఖరీదైన పాలిహిల్ ప్రాంతంలో 17 అంతస్తులతో, 66 మీటర్ల ఎత్తులో కళ్లు చెదిరేలా ఉండే అనిల్ అంబానీ నివాసం 'అబోద్' ఇప్పుడు ప్రభుత్వ పరం కానుంది. రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి వ్యతిరేకంగా సాగుతున్న మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా ఈ భారీ ఆస్తిని జప్తు చేస్తున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారికంగా ప్రకటించింది. బహిరంగ మార్కెట్‌లో రూ.3,716.83 కోట్ల విలువ చేసే ఈ భవనాన్ని ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ కింద తాత్కాలికంగా స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ఈ కేసులో తాజా జప్తుతో కలిపి ఇప్పటివరకు అంబానీ గ్రూప్‌కు చెందిన మొత్తం రూ.15,700 కోట్ల విలువైన - మిగతా3లో

## మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పదవీ కాలం పొడిగింపు



- పదవీకాలం ముగిసిన ఒకరోజు తర్వాత సర్కార్ నిర్ణయం
- 2028 ఫిబ్రవరి చివరి వరకు పదవీకాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు



## యూట్యూబర్ అన్వేష్‌పై లుకౌట్ నోటీసులు

- ఇండియాలోకి అడుగుపెట్టగానే అరెస్ట్ చేసేలా చర్యలు
- తన సోషల్ మీడియా అకౌంట్ల ద్వారా అసభ్యకర వీడియోలు రిలీజ్
- హిందూ దేవుళ్లపైనా అనుచిత వ్యాఖ్యాలు
- ఇప్పటికే ఇన్‌స్టాగ్రాం అకౌంట్‌ను బ్లాక్ చేసిన పోలీసులు
- యూట్యూబ్ ఛానల్స్ బ్లాక్ చేయించేందుకు లెటర్స్
- అన్వేష్ పై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసులు




## యూట్యూబర్ కోమలి ఆత్మహత్య

- సాఫ్ట్‌వేర్ ఉద్యోగితో ప్రేమాయణం
- అతడు బ్రేకప్ చెప్పడంతో సూసైడ్
- కోమలిని వదిలేసి మరో అమ్మాయితో ఎఫైర్
- ప్రియుడు దక్కాలని తిరుమల మెట్లకు బొట్లు పెట్టిన కోమలి
- కన్నీరు పెట్టిస్తున్న కోమలి సూసైట్ నోట్

ప్రతిఘటన, హైదరాబాద్

ప్రముఖ యూట్యూబర్ కోమలి ఆత్మహత్యకు పాల్పడింది. ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని ప్రాణాలు తీసుకుంది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని మణికొండ చిత్రపురి కాలనీలో తన మామ ఇంట్లో ఉంటోంది. మల్లారెడ్డి యూనివర్సిటీలో బీఎస్సీ చదువుతు.. పార్ట్ టైమ్‌లో యూట్యూబ్ - మిగతా3లో



## రైతుబంధుకు ఎగనామం

- రైతన్నల ఉసురు పోసుకుంటున్న కాంగ్రెస్ సర్కార్ : హరీష్‌రావు
- ఓట్ల కోసం అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాధాన్యతలు ఇప్పుడు పూర్తిగా మారిపోయాయి
- పాలకుల విలాసాలకు, బడా కాంట్రాక్టర్ల కమీషన్లకు ప్రజాధనాన్ని మంచినీళ్లలా ఖర్చు చేస్తున్నారు
- ఎన్నికల ముందు ఎకరానికి రూ.15వేలు ఇస్తామని రైతులను నిలువునా మోసం చేసి, ఇప్పటికే రెండు సీజన్ల రైతుబంధుకు ఎగనామం పెట్టారు

## సీఎం రేవంత్ రెడ్డితో అడోబ్ సీఈవో భేటీ



ప్రతిఘటన, హైదరాబాద్

తెలంగాణ రైజింగ్-2047 విజన్ బోర్డ్ సభ్యులు, అడోబ్ సీఈవో శంతను నారాయణ్ బుధవారం సీఎం రేవంత్ రెడ్డి తో భేటీ అయ్యారు. గ్లోబల్ ట్రెండ్స్, అవకాశాలపై ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. గ్లోబల్ మానుఫ్యాక్చరింగ్, గ్రీన్ ఎనర్జీ, ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, స్కిల్లింగ్, రీస్కిల్లింగ్‌కు సంబంధించిన అంశాలపై సీఎంతో చర్చించారు. తెలంగాణను మానుఫ్యాక్చరింగ్ పవర్‌గా తీర్చిదిద్దాలని, ఇందుకు కొన్ని ముఖ్యమైన సంస్థలను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఎకానమీపై ఏఐ రెవెల్యూషన్ ప్రభావం, రాబోయే రోజుల్లో ఏఐని సమర్థవంతంగా వినియోగించుకునే అంశాలపై శంతను నారాయణ్‌తో చర్చించారు. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు అన్ని రకాలుగా సహకారం అందించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.




## బీఆర్ఎస్ అప్పులు రేవంత్ మెడకు..

### రాష్ట్ర సంపదలో సగభాగం రుణచెల్లింపులే

- ఆరేళ్లలో రూ.72,766 కోట్ల చెల్లింపులు
- ఒక్క ఏడాదిలోనే రూ.33,574 కోట్లు చెల్లించిన రేవంత్
- కాళేశ్వరం ప్రాజెక్టు వడ్డీలకే వేల కోట్లు ధారాదత్తం
- జనవరి నెల వడ్డీలకే రూ.417.34 కోట్లు
- సమాచార హక్కు చట్టం ద్వారా వెలుగులోకి..

ప్రతిఘటన, హైదరాబాద్

గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు కోసం అప్పులు చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని తీర్చే పనిలో పడింది. బీఆర్ఎస్ హయాంలో 2020-23 మధ్య కాలంలో నాలుగేళ్లలో రూ. 25,803 కోట్ల మేర రుణాలను తిరిగి చెల్లిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం గడచిన రెండేండ్లలోనే రూ. 46,962 కోట్లను చెల్లించింది. మొత్తంగా ఇప్పటివరకు కాళేశ్వరం ప్రాజెక్టు కోసం చేసిన అప్పుల్లో రూ. 72, 766.16 కోట్ల భారం తగ్గినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వానికి గడచిన రెండేళ్లలో ఆదాయం ఎక్కువగా - మిగతా3లో

## ఇల్లంతా నోట్ల కట్టలే!




ఒడిశాలో ఓ చిన్న లంచం కేసు దర్యాప్తు భారీ అవినీతి కుంభకోణాన్ని బయటపెట్టింది. రూ.30 వేల లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ప్రభుత్వ అధికారి ఇంట్లో కోట్ల రూపాయల నగదు లభించడంతో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేగింది. విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్న నగదు పరిమాణం చూసి వారు కూడా ఆశ్చర్యానికి గురయ్యారు. ఒడిశాలోని కటక్ సర్కిల్ గనులశాఖ డిప్యూటీ డైరెక్టర్‌గా పనిచేస్తున్న దేబబ్రత మహంతి అవినీతి ఆరోపణలపై అరెస్టయ్యాడు. లైసెన్స్ పొందిన ఓ బొగ్గు వ్యాపారి నుంచి డిపో నిర్వహణ, రవాణా అనుమతుల కోసం రూ.30 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఫిర్యాదు అందడంతో ఒడిశా విజిలెన్స్ డైరెక్టరేట్ అధికారులు ఉచ్చు వేశారు. మంగళవారం రాత్రి లంచం తీసుకుంటున్న సమయంలోనే ఆయనను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అరెస్టు అనంతరం కేసు నమోదు చేసి, బుధవారం ఉదయం నుంచి మూడు చోట్ల ఏకకాలంలో సోదాలు చేపట్టారు. భువనేశ్వర్?లోని ఆయన నివాస ఫ్లాట్, భద్రక్ జిల్లాలోని స్వగ్రామ ఇల్లు, అలాగే కటక్‌లోని కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సోదాల్లో బయటపడిన నగదు చూసి అధికారులు షాక్‌కు గురయ్యారు. భువనేశ్వర్‌లోని అపార్ట్‌మెంట్‌లో ట్రాలీ బ్యాగులు, అల్మారాలు, డ్రాయర్లలో దాచిపెట్టిన నగదును లెక్కించగా రూ.4 కోట్లకు పైగా ఉన్నట్లు గుర్తించారు. లెక్కల్లో చూపించని ఈ మొత్తం నగదును స్వాధీనం చేసుకున్నారు. ఇంకా లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుందని విజిలెన్స్ వర్గాలు తెలిపాయి. అదనంగా ఆయన కార్యాలయంలోని టేబుల్ డ్రాయర్‌లో మరో రూ.1.20 లక్షల నగదు కూడా పట్టుబడింది. ఇదే కాకుండా మహంతికి చెందిన మరిన్ని ఆస్తులు కూడా వెలుగులోకి వచ్చాయి. భువనేశ్వర్ సమీపంలోని పహాలా ప్రాంతంలో సుమారు 2,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న రెండంతస్తుల భవనం, దాదాపు 130 గ్రాముల బంగారు ఆభరణాలను అధికారులు గుర్తించారు. ఇవన్నీ ఆయన అధికారిక ఆదాయానికి మించి ఉన్నాయని అనుమానిస్తున్నారు. స్థిర, చరాస్తుల పూర్తి వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. విజిలెన్స్ అధికారులు చెబుతున్న ప్రకారం, ఒడిశా చరిత్రలో ఒకే అధికారి ఇంటి నుంచి ఇంత పెద్ద మొత్తంలో నగదు స్వాధీనం కావడం ఇదే తొలిసారి. గతంలో కూడా పలువురు అధికారులపై సోదాలు జరిగి కోట్లు బయటపడినప్పటికీ, ఈ స్థాయి నగదు ఎప్పుడూ దొరకలేదని పేర్కొన్నారు.

మహంతి ఉద్యోగ ప్రస్థానం కూడా పరిశీలనలోకి వచ్చింది. 2004లో జూనియర్ మైనింగ్ ఆఫీసర్‌గా ప్రభుత్వ సేవలో చేరిన ఆయన బాలంగీర్, బారిపడ, బెర్హాంపూర్, కటక్, భువనేశ్వర్ తదితర ప్రాంతాల్లో విధులు నిర్వర్తించారు. తరువాత ప్రమోషన్లు పొందుతూ ఇటీవలే కటక్ సర్కిల్ డిప్యూటీ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. అయితే కొద్ది కాలంలోనే అవినీతి ఆరోపణలతో చిక్కుకోవడం సంచలనంగా మారింది. భువనేశ్వర్ విజిలెన్స్ విభాగం ఎస్పీ సరోజ్ కుమార్ సామల్ మీడియాతో మాట్లాడుతూ, మహంతిని స్పెషల్ విజిలెన్స్ కోర్టులో హాజరుపరుస్తామని, అతని ఆస్తులపై సమగ్ర విచారణ చేపడతామని తెలిపారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసి మరిన్ని వివరాలు సేకరిస్తున్నామని చెప్పారు. రూ.30 వేల లంచం కేసుతో మొదలైన ఈ దర్యాప్తు కోట్ల రూపాయల అక్రమ సంపాదనను బయటపెట్టడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ప్రభుత్వ శాఖల్లో అవినీతి ఎంతగా వేర్లు వేసిందనే ప్రశ్న మళ్లీ ముందుకు వచ్చింది. విజిలెన్స్ శాఖ చర్యలతో ఇతర అవినీతి అధికారులకు ఇది గట్టి హెచ్చరికగా మారింది.

## ఇద్దరు రష్యన్ మహిళలతో సంబంధాలు ఉన్నాయి కానీ

సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణంలో తన పేరు ఉండటంపై మైక్రోసాఫ్ట్ సహవ్యవస్థాపకుడు బిల్ గేట్స్ స్పందించారు. ఎప్‌స్టీన్స్‌తో సంబంధాలు ఉన్నాయని, కానీ ఆయన నేరాల్లో భాగస్వామ్యం కాలేదని స్పష్టం చేశారు. జెఫ్రీ ఎప్‌స్టీన్స్‌తో తనకు సంబంధం ఉండటంపై బిల్ గేట్స్ తన గేట్స్ ఫౌండేషన్ సిబ్బందికి క్షమాపణలు చెప్పారు. తాను చట్టవిరుద్ధంగా ఏ పని చేయలేదని ఆయన స్పష్టం చేశారు. అయితే ఇద్దరు రష్యన్ మహిళలతో సంబంధాలు ఉన్నాయని ఆయన అంగీకరించడం గమనార్హం. నేరాల్లో మాత్రం భాగస్వామ్యం లేదని 'ది వాల్ స్ట్రీట్ జర్నల్' ఇంటర్వ్యూలో ఈ అంశాలను పేర్కొన్నారు. ఎప్‌స్టీన్స్‌తో సంబంధాలు, అతని సమావేశాలలో గేట్స్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్‌లు పాల్గొనడం తాను చేసిన తప్పు అని అంగీకరించారు. ఎప్‌స్టీన్ నేరాలు తమ ఫౌండేషన్ విలువలకు, లక్ష్యాలకు వ్యతిరేకమని తెలిపారు. ఎప్‌స్టీన్‌తో సంబంధాలు తమ ప్రతిష్ఠకు సంబంధించిన అంశమని పేర్కొన్నారు.

## 8వ తరగతిలో వివాదాస్పద పాఠం.. స్పందించిన కేంద్ర ప్రభుత్వం




'నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రిసెర్చ్ అండ్ ట్రెయినింగ్ 8వ తరగతి సోషల్ పుస్తకంలో 'న్యాయవ్యవస్థలో అవినీతి' అనే అంశాన్ని ప్రవేశపెట్టింది. అయితే ఇలాంటి పాఠ్యాంశాన్ని పాఠ్య పుస్తకంలో చేర్చడం వివాదానికి దారితీసింది. ఈ విషయంపై సుప్రీంకోర్టు కూడా తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. న్యాయవ్యవస్థ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను తాము సహించబోమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి హెచ్చరించారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పందించాయి. వివాదాస్పదమైన ఆ పాఠ్యాంశాన్ని తొలగించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నాయి. అలాంటి అంశాలను చేర్చకుండా ఉండాల్సిందన్న అభిప్రాయం వ్యక్తంచేశాయి. అవి ఆమోదయోగ్యమైనవి కావని, వాటి స్థానంలో స్ఫూర్తిదాయక అంశాలు చేర్చాల్సిందని అభిప్రాయపడ్డాయి. ఈ మేరకు జాతీయ మీడియాలో కథనాలు ప్రచురితమయ్యాయి. ఎన్సీఈఆర్టీ 8వ తరగతి విద్యార్థులకు న్యాయవ్యవస్థలో అవినీతి గురించి బోధిస్తోందని సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టు దృష్టికి తీసుకురావడంతో.. దీనిపై అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆ పాఠ్యాంశాన్ని తొలగించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

# 'పాత నేతలు శాశ్వతంగా ఉండలేరు



కర్ణాటక మంత్రివర్గంలోకి కొత్త రక్తానికి అవకాశం కల్పించాలని ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. పాత తరం నాయకులు ఎప్పటికీ కొనసాగలేరని, పార్టీ భవిష్యత్తు కోసం తాజా ఆలోచనలు అవసరమని పేర్కొన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో పాల్గొన్న శివకుమార్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. తొలిసారి ఎన్నికైన ఎమ్మెల్యేలకు కేబినేట్?లో స్థానం కల్పించాలన్న డిమాండ్‌కు మద్దతు తెలిపారు. తన కేబినేట్ సహచరుడు హెచ్‌సీ మహాదేవప్ప చేసిన దళిత ముఖ్యమంత్రి వ్యాఖ్యలపై స్పందిస్తూ, రాష్ట్రంలో నాయకత్వ మార్పు గురించి తనకు ఎలాంటి సమాచారం లేదని శివకుమార్ తెలిపారు. మహాదేవప్ప చేసిన వ్యాఖ్యలను వినినట్లు చెప్పారు. ఆయన హైకమాండ్‌కు దగ్గరగా ఉంటారని, మార్పునకు సంబంధించి మంత్రి మహదేవప్ప వద్ద సమాచారం ఉండి ఉంటుందని తెలిపారు. అందుకే దళిత నాయకుడు ముఖ్యమంత్రి కావాలని వ్యాఖ్యలు చేసి ఉంటారని అన్నారు. కానీ తన దగ్గర మాత్రం ఎలాంటి సమాచారం లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా మంత్రుల వ్యాఖ్యలపై నిశ్శబ్దంగా ఉన్నారన్న విమర్శలపై శివకుమార్ స్పందించారు. మంత్రులు, ఎమ్మెల్యేలను నియంత్రించాల్సింది ముఖ్యమంత్రే అని తెలిపారు. పార్టీకి సంబంధించిన విషయాలను తాను ఎప్పటికప్పుడు అధిష్ఠానంతో చర్చిస్తూ వస్తున్నానని తెలిపారు.

**దిల్లీకి వెళ్తా- అందులో కొత్త ఏం లేదు : డీకే**

తనను, ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను దిల్లీకి పిలిచారనే వార్తలపై స్పందిస్తూ, తనకు ఎలాంటి కాల్స్? రాలేదని స్పష్టం చేశారు. తన శాఖకు సంబంధించిన పనుల కోసం దిల్లీకి వెళ్లాల్సి ఉందని శివకుమార్ తెలిపారు. మంత్రి సతీశ్ జార్ఖిహొళి సీనియరు నాయకుడని, తనతో కలిసి కార్యాధ్యక్షునిగా సేవలు అందించారని పేర్కొన్నారు. వారానికి ఒకసారైనా తామిద్దరం మాట్లాడుకుంటామన్నారు. పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడమే మా నాయకులందరి ఏకైక అజెండా అని చెప్పారు. "నేను దిల్లీకి వెళ్తాను. దాని గురించి కొత్తగా ఏదైనా ఉందా? నేను ఎవరి అనుమతి తీసుకోవాల్సిన అవసరం లేదు. నేను అనేక విద్యా సంస్థలను నిర్వహిస్తున్నా. ఆ విషయాలకు సంబంధించి నేను దిల్లీకి వెళ్తున్నా. హైకమాండ్ నాయకులను కూడా కలుస్తాను. అలాగే రాహుల్ గాంధీ, సోనియా గాంధీను కూడా కలుస్తా. ఇక మల్లికార్జున ఖర్గే ఇక్కడ బెంగళూరులో ఉంటారు. నేను ఆయనను ఇక్కడ కలుస్తాను' అని డీకే తెలిపారు.

మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ నేపథ్యంలో, తమకూ అవకాశం కల్పించాలని కోరుతూ తొలిసారి ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సీఎం సిద్ధరామయ్య, శివకుమార్ సహా పార్టీ అధిష్ఠానానికి లేఖ రాశారు. ఈసారి 38 మందిని కొత్తగా అసెంబ్లీకి పంపడం ద్వారా ప్రజలు యువ నాయకత్వం కోరుకుంటున్నారని, ఆ మేరకు కనీసం నూతనంగా ఎన్నికైన ఐదుగురికి మంత్రి పదవులు ఇవ్వాలని కోరారు. కొత్త ఎమ్మెల్యేల డిమాండ్‌కు పూర్తి మద్దతు ప్రకటించిన శివకుమార్ కేబినెట్‌లోకి కొత్త తరాన్ని ఆహ్వానించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.

**ఐదేళ్లూ నేనే సీఎంగా ఉంటా!**

గతేడాది, నవంబర్? 20తో కర్ణాటకలోని కాంగ్రెస్? ప్రభుత్వం తన ఐదేళ్ల పదవీకాలంలో సగం పూర్తి చేసుకుంది. దీంతో ముఖ్యమంత్రి పదవీపై గత కొద్దిరోజులుగా టాక్? నడుస్తోంది. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత ముఖ్యమంత్రి పదవిపై కర్ణాటక రాష్ట్ర కాంగ్రెస్?లో తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. సిద్ధరామయ్య, డీకే శివకుమార్‌లు రెండున్నరేళ్ల పాటు పదవిలో కొనసాగేలా అంగీకారానికి వచ్చారని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే, ఈ ఊహాగానాలను సిద్ధరామయ్య ఖండించారు. ఐదేళ్లూ తానే సీఎంగా ఉంటానని పలుమార్లు స్పష్టం చేశారు. అదే సమయంలో డీకే కూడా ఈ విషయంపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని అనేక సార్లు చెప్పారు.

# ఎన్నికల కోసం లగ్జరీ ప్రచార వాహనాలు



తమిళనాడులో అప్పుడే ఎన్నికల వేడి మొదలైంది. రాజకీయ పార్టీలు తమ ప్రచార వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి. అయితే గతంలో మాదిరిగా కాకుండా ఈసారి లగ్జరీ లుక్స్?తో అత్యాధునిక సౌకర్యాలు కలిగిన ప్రచార వాహనాలను సిద్ధం చేయిస్తున్నాయి. అందులో కంప్యూటర్లు, స్మార్ట్? ఎల్?ఈడీలు, రోల్స్? రాయిస్? కారులోని పుష్? క్యాబిన్? తరహా ఇంటీరియర్?ను ఏర్పాటు చేస్తున్నారు. ఏంటీ ఆశ్చర్యంగా ఉందా? అయితే ఈ పూర్తి కథనం చదవండి.

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రధాన పార్టీలు ఓ వైపు పొత్తులు, సీట్ల సర్దుబాటు చర్చలు చూస్తూనే, మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయి కార్యకలాపాలు మొదలుపెట్టాయి. ఇప్పటికే పలు ప్రాంతాల్లో గోడలపై ఆయా పార్టీలు చిహ్నాలు దర్శనమిస్తున్నాయి. ఏప్రిల్?లో ఎన్నికలు జరిగే అవకాశం ఉండడంతో, రాజకీయ పార్టీలు ప్రజలను ప్రసన్నం చేసుకునేందుకు ముమ్మరంగా ప్రచారం చేయడానికి సిద్ధమవుతున్నాయి.

**లగ్జరీ ప్రచార వాహనాల కోసం ఆర్డర్స్**

అందుకే పలు రాజకీయ పార్టీలు కోయంబత్తూరులోని శివానంద కాలనీలో ఉన్న ఓ ప్రైవేటు సంస్థకు భారీగా ఆర్డర్లు ఇస్తున్నాయి. తమ నాయకుల కోసం ప్రత్యేకంగా అత్యంత విలాసవంతమైన ప్రచార రథాలను తయారు చేయమని అడుగుతున్నాయి. తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్?లకు చెందిన నాయకుల కోసం ఎన్నికల ప్రచార వాహనాలు డిజైన్ చేసిన అనుభవం ఈ ప్రైవేట్ సంస్థకు ఉంది. క్రమంగా ఇది రాజకీయ నాయకుల కోసం క్యాంపెయిన్? వెహికల్స్? తయారుచేసే అగ్రగామి సంస్థగా ఎదిగింది. అందుకే ఇప్పుడు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు తమ కోసం అత్యాధునిక సౌకర్యాలున్న వ్యాన్?ల కోసం ఆ సంస్థను ఆశ్రయిస్తున్నాయి. "గతంలో రాజకీయ నాయకులు తమ ఎన్నికల ప్రచారం కోసం ఎక్కువగా 'టెంపో ట్రావెలర్ల'ను ఉపయోగించేవారు. కానీ ఇప్పుడు మార్కెట్లోకి 'ఫోర్స్? అర్బానియా' వ్యాన్?లు వచ్చేశాయి. ఇవి చాలా సౌకర్యవంతంగా ఉంటాయి. అందుకే వారి అవసరాలకు అనుగుణంగా వీటిని అప్‌గ్రేడ్ చేస్తున్నాం. మేము రీమోలింగ్ చేసిన వాహనాలను పరిశీలిస్తే, అందులో అత్యాధునిక సాంకేతికతతో, లగ్జరీ ఫిట్టింగ్‌లతో అద్భుతంగా ఉంటుంది." రియాస్, ఎన్నికల ప్రచార వాహనాలను రీమోడలింగ్ చేసే ప్రైవేటు సంస్థ యజమాని

**డిజైన్ చేశారిలా!**

"రాజకీయ నాయకులు ఎన్నికల కోసం దీర్ఘకాలంపాటు ప్రచారం నిర్వహించాల్సి ఉంటుంది. అందుకే వారికి సౌకర్యవంతంగా ఉండేందుకు, ఫోర్స్? అర్బానియాను రీడిజైన్ చేశాం. అందులో నేతలు కూర్చునేందుకు 'స్వివెల్? మెకానిజం'తో కూడిన సీట్లు అమర్చాం. దీని వల్ల వారు సౌకర్యవంతంగా కూర్చొని ప్రసంగించవచ్చు. అంతేకాదు వాహనంలోనే సులభంగా అటూఇటూ కదలవచ్చు. ఇక బహిరంగ సభల కోసం ఈ వ్యాన్లలో హైడ్రాలిక్?/ మాన్యువల్ లిఫ్ట్? సిస్టమ్?తో కూడిన స్టేజ్? ఏర్పాటు చేశాం. లిఫ్ట్ ఇష్టం లేనివారు కదిలే మెట్లను కూడా ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ ఫీచర్స్ వల్ల నేతలు ఎత్తైన వేదికపై నుంచి నేరుగా ప్రజలతో మాట్లాడే అవకాశం ఏర్పడుతుంది. ఇక నేతల సుదీర్ఘ ప్రచారయాత్రలను దృష్టిలో ఉంచుకుని, వాహనంలో విశ్రాంతి తీసుకోవడానికి బెర్త్?లు ఏర్పాటు చేశాం. పార్టీ కార్యకర్తలతో, ముఖ్యులతో సమావేశం నిర్వహించడానికి సోఫా సెట్లు కూడా పొందుపరిచాం. అంతేకాదు ఈ ప్రచార వాహనాల్లో ప్రత్యేకమైన లైటింగ్ సిస్టమ్ పెట్టాం. దీని వల్ల నాయకులు వాహనం లోపల ఉన్నప్పటికీ, బయట ఉన్న కార్యకర్తలు వారిని స్పష్టంగా చూడవచ్చు. అలాగే నాయకులు ఇచ్చే ప్రసంగాలు ప్రజలందరికీ స్పష్టంగా వినిపించేలా దీనిలో అత్యాధునిక ఆడియో సిస్టమ్?లను ఏర్పాటు చేశాం. నేతల వెంట వచ్చే భద్రతా సిబ్బంది కోసం వాహన బయట హ్యాండ్?రైల్స్?, మెట్లు పెట్టాం. దీని వల్ల సుమారు 15 మంది సిబ్బంది ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రయాణించవచ్చు" అని రియాస్ పేర్కొన్నారు.

**అడ్వాన్స్‌డ్ ఫీచర్స్**

గత ఎన్నికల్లో వాడిన ప్రచార వాహనాల కంటే, ఈసారి తయారు చేస్తున్న వాహనాల్లో అత్యాధునిక ఫీచర్లను పొందుపరిచినట్లు రియాస్ పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రచార రథాల్లో కంప్యూటర్లు, ప్రింటర్లు, 24 గంటల ఇంటర్నెట్ సౌకర్యం, రెండు స్మార్ట్? ఎల్?ఈడీ టీవీలు, బయటివైపు ఒక పెద్ద ఎల్?ఈడీ డిస్?ప్లే స్క్రీన్?, ప్రచార కార్యక్రమాలను రికార్డ్ చేయడానికి కెమెరాలు అమర్చినట్లు తెలిపారు.

"ఇక లగ్జరీల విషయానికి వస్తే, టచ్? సెన్సార్స్?తో పనిచేసే రెక్లైనర్ సీట్లు, రోల్స్ రాయిస్? కార్ల తరహాలో ప్రీమియం యాంబియెంట్? సీలింగ్ లైటింగ్, అధునాతన గ్రీన్? రెస్ట్?రూమ్? సౌకర్యాలు ఉంటాయి. అయితే ఈ హై-ఎండ్? ప్రచార వాహనాల తయారీకి అయ్యే ఖర్చు, వాటిలో పొందుపరిచే ఫీచర్లు, స్పెసిఫికేషన్లను బట్టి సుమారు రూ.7 లక్షల నుంచి రూ.1 కోటి వరకు ఉంటుంది. వివిధ రాజకీయ పార్టీలు నుంచి, ముఖ్యంగా చెన్నై నుంచి ఆర్డర్లు వెల్లువెత్తుతున్నాయి. జనవరి నెలలోనే మేము 7 వాహనాలను డెలివరీ చేశాం. మరికొన్ని తయారీ దశలో ఉన్నాయి." అని రియాస్ చెప్పారు. ఎన్నికల తేదీ దగ్గర పడుతుండడంతో ఈ తరహా వాహనాలకు మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు.

## ముంబైలో పెరుగుతున్న వాయు కాలుష్యం..

# దిగజారిన గాలి నాణ్యత



దేశ రాజధాని ఢిల్లీతో పోటీపడుతూ వాణిజ్య రాజధాని ముంబైలో కూడా వాయుకాలుష్యం పెరిగిపోతోంది. రోజూ గాలి నాణ్యత పడిపోతోంది. ఈ విషయాన్ని తాజా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఏక్యూఐ) నివేదిక తేల్చింది. ఇటీవల ఏక్యూఐ ఏకంగా కొన్నిచోట్ల 300 పాయింట్లు దాటింది. సాధారణంగా 50 లోపు ఉంటే ఆరోగ్యం. 51-100 వరకు ఉంటే ఫర్వాలేదు. కానీ, 100 దాటితే ఆందోళనకరం. అలాంటిది ముంబైలో ఏక్యూఐ వారం రోజులుగా 100 పైనే నమోదవుతోంది. ఈ నెల 17న 123, 18న 78, 19న 153, 20న 318, 21న 259, 22న 240, 23న 190, 24న 250 పాయింట్లుగా నమోదైంది. ఈ తరహాలో వాయు కాలుష్యం శీతాకాలంలో, ఢిల్లీలో నమోదవుతుంటుంది. అయితే, ఇప్పుడు ఇది ముంబైలోనూ మొదలవ్వడం ఆందోళనకరం. సాధారణంగా ముంబైలో చేపల వాసన, సముద్ర నీటి నుంచి వచ్చే ఉప్పు గాలి వంటివి ఇబ్బంది పెడుతుంటాయి. కానీ, ఇప్పుడు అక్కడి ప్రజలు వాయు కాలుష్యంతో ఇబ్బంది పడుతున్నారు. దీనికి చుట్టుపక్కల ప్రాంతాల్లో రైతులు పంట వ్యర్థాలను తగలబెట్టడం, సిటీలో చెత్తను తగలబెట్టడం ప్రధాన కారణాలుగా నిపుణులు పేర్కొంటున్నారు. అలాగే నిర్మాణ రంగం నుంచి వచ్చే సన్నని ఇసుక, రోడ్లపై నుంచి లేచే మట్టి వంటివి కూడా వాయుకాలుష్యానికి కారణాలు. ముంబైలో బిల్డింగుల కూల్చివేతలు, కొత్తవి నిర్మించడాలు నిత్యం జరుగుతూనే ఉంటాయి. వీటికి సంబంధించి సిమెంట్, ఇసుక వంటి వ్యర్థాలు గాలిలో ఎక్కువగా కలిసిపోతున్నాయి. పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యం, వాహనాల కాలుష్యం వంటివి కూడా ముంబైలో గాలి నాణ్యత తగ్గడానికి కారణాలు. ఇక ముంబైలో కాలుష్యం పెరగడంపై బాంబే హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. స్థానిక బీఎంసీ, ఎన్‌ఎంఎంసీ అధికారులకు కీలక హెచ్చరికలు జారీ చేసింది. కాలుష్యాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని సూచించింది. ఈ విషయంలో విఫలమైతే బీఎంసీ, ఎన్‌ఎంఎంసీ కమిషనర్లకు వేతనాలు ఆపాలని కూడా సూచించింది. వాయు కాలుష్యం ఇంతలా పెరిగిపోతున్నా అరికట్టడంలో విఫలమవుతున్న స్థానిక నాయకత్వం, ప్రభుత్వంపై అక్కడి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రతిఘటన
తెలుగు దిన పత్రిక
గురువారం 26 ఫిబ్రవరి 2026

# నల్లగొండలో రూ.193 కోట్ల సీఎంఆర్ స్కామ్

-మొదటిపేజీ తరువాయి

మిల్లులే ప్రభుత్వ ధనాన్ని కాజేయడంలో కింగ్ మేకర్లు అయ్యాయి. ప్రజలకు అందాల్సిన సీఎంఆర్ బియ్యం పక్కదారి పడుతున్నాయి. ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొన్న ధాన్యాన్ని సీఎంఆర్ గా మార్చి ఇచ్చేందుకు రైస్ మిల్లులకు ఏటా కేటాయిస్తుంటారు. వడ్లను బియ్యంగా మార్చి తిరిగి ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంటుంది. కానీ రైస్ మిల్లర్లు కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం నుంచి తీసుకున్న ధాన్యాన్ని ఏండ్ల తరబడిగా సీఎంఆర్ గా మార్చట్లేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఏటా ఇదే తంతు. అయినా అధికారుల తీరు మాత్రం మారట్లేదు. సాక్షాత్తూ తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత జిల్లాలో మూడేండ్ల క్రితం అక్షరాల రూ.193 కోట్ల సీఎంఆర్ స్కామ్ జరిగింది. అయినా నేటికీ ఆ స్కామ్ అంతు తేల్చట్లేదు అధికారులు.

**నల్లగొండ జిల్లాలో స్కామ్ జరిగింది ఈ మిల్లుల్లోనే..**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2022-23 సంవత్సరానికి సంబంధించి పౌరసరఫరాల శాఖ మిల్లర్లకు భారీగా ధాన్యం కేటాయించింది. అయితే అందులో చిట్యాల వరలక్ష్మి పారాబాయిల్డ్, కేతేపల్లి చాముండేశ్వరి, మునుగోడు మురళీ మనోహర్, నల్లగొండలోని రామలక్ష్మణ్, కనక మహాలక్ష్మి, సుమాంజలి, గౌతమి ఇండస్ట్రీస్ సైతం సీఎంఆర్గా మార్చి ఇస్తామని కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని తీసుకున్నాయి. కానీ తిరిగి ఇవ్వాల్సిన సీఎంఆర్ బియ్యం మాత్రం పత్తాకు లేవు. దాదాపు ఏడు మిల్లులు మొత్తం 58,955 మెట్రిక్ టన్నుల ధాన్యం తిరిగివ్వలేదు. ఆ ధాన్యం విలువ అక్షరాల రూ. 193 కోట్లకు పైమాటే. అయితే ఏడాది క్రితం ప్రభుత్వం ఈ ధాన్యాన్ని వేలం వేస్తే.. కొనుగోలు దారులు వెళ్ళి చూస్తే మిల్లుల్లో ధాన్యం మాయమయ్యింది. దీంతో అసలు విషయం బట్టబయలయ్యింది. ప్రభుత్వం ఇచ్చిన ధాన్యాన్ని మర పట్టించిన రైస్ మిల్లర్లు.. బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించకుండా కాకినాడ పోర్టుకు తరలించి అమ్ముకున్నారని అధికారుల ధ్రువీకరణలో తేలింది.

**పక్కా ప్లాన్తో ఏండ్ల తరబడి దందా..**

ఉమ్మడి జిల్లాకు ఇదేం కొత్త వ్యవహారం కాదు. ఏటా ప్రభుత్వం నుంచి ధాన్యం తీసుకోవడం.. దాన్ని ఇతరులకు అమ్ముకోవడం పరిపాటే. కొంతమంది మిల్లర్లు అయితే అసలు లేని ధాన్యానికి ట్రక్ షీట్లు సృష్టించి రూ.కోట్ల స్కామ్ చేసిన ఉదంతాలు జిల్లాలో లేకపోలేదు. మరికొంతమంది మిల్లర్లు ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యాన్ని తక్కువ ధరకు తీసుకొచ్చి.. ప్రభుత్వానికి ఎక్కువ ధరకు అంటిగట్టిన ఘనులు లేకపోలేదు. అయితే రూ.193 కోట్ల స్కామ్ చేసిన ఏడు మిల్లుల యాజమాన్యాలు మూడేండ్లుగా పక్కా ప్లాన్తో సీఎంఆర్ ఎగవేతకు ప్లాన్ వేశారు. అయితే ఈ మిల్లర్ల వెనుక రాజకీయ నేతల అండదండలు ఉండడం గమనార్హం. పొలిటికల్ లీడర్లకు బినామీలుగా మారి.. రూ.193 కోట్లను మాయం చేశారు. ఇలా స్వాహా చేసిన సొమ్మును హైదరాబాద్ మహానగరంతో పాటు ఇతర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వెంచర్లలో పెట్టుబడులు పెట్టడం.. సినిమాల్లో ఇన్వెస్ట్ చేయడం.. స్థిరాస్థులను మార్టిగేజ్ చేసుకుని అధిక వడ్డీలకు తిప్పడం.. తదితర మార్గాల్లో భారీగా సొమ్ము చేసుకున్నారు. ప్రభుత్వానికి మాత్రం నేటికీ నయా పైసా చెల్లించలేదు. అయితే ఈ వ్యవహారంపై నాన్బెయిలబుల్ కేసులు పెట్టామని అధికారులు చెబుతున్నారు. కానీ ధాన్యం రికవరీ సంగతి మర్చిపోయారు. ఇంత జరుగుతున్నా.. మంత్రి ఉత్తమ్ మాత్రం మౌనం వహించడం వెనుక ఆంతర్యం ఏంటో అర్థం కావట్లేదు. రెవెన్యూ రికవరీ యాక్ట్ కాగితాలకే పరిమిత మైందా..? ప్రభుత్వ సొమ్ము అంటే లెక్కలేకుండా పోయిందా..? వాటాలిస్తే.. అధికారులు, ప్రజాప్రతినిధులకు స్కామ్ల సంగతి పట్టదా..? అన్న ప్రశ్నలు సామాన్యుల్లో లేకపోలేదు.

## మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పదవీ కాలం పొడిగింపు

ప్రతిఘటన, హైదరాబాద్

మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి పదవీకాలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరో రెండేళ్ల పాటు పొడిగించింది. ఈ మేరకు ప్రభుత్వం బుధవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన పదవీకాలం ఫిబ్రవరి 24తో ముగిసింది. దీంతో ప్రభుత్వం పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నది. దీంతో 2028 ఫిబ్రవరి చివరి వరకు ఆయన మీడియా అకాడమీ చైర్మన్గా కొనసాగనున్నారు. పదవీ కాలం ముగిసిన మరుసటి రోజున ఉత్తర్వులు జారీ చేయడం గమనార్హం. సాధారణంగా పదవీకాలం ముగియడానికి కొన్ని గంటల ముందే ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడం ఆనవాయితీ కానీ ఇప్పుడు మాత్రం మరుసటి రోజున ఉత్తర్వులు రెడీ అయ్యాయి. ప్రస్తుతం జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ జరుగుతున్న సమయంలో మీడియా అకాడమీ యాక్టివ్ రోల్ పోషించాల్సి ఉంటుంది. చైర్మన్ లేకపోతే అకాడమీ పాత్ర అధికారులకే పరిమితం కానున్నది. దీంతో చైర్మన్ నియామకంపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. గత ప్రభుత్వం జారీ చేసిన అక్రెడిటేషన్ కార్డులే ఇప్పటికీ 'ఎక్స్ టెన్షన్' పేరుతో కొనసాగుతున్నాయి. ఈ నెల చివరికే కొత్తవి వస్తాయని భావించినా మార్చి 31 వరకు ఈ కార్డుల గడువు పొడిగిస్తూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల విభాగం ఇటీవలే ఆదేశాలు ఇచ్చింది. మరోసారి పొడిగించాల్సిన అవసరం లేకుండా అప్పటికల్లా కొత్త కార్డులు ఇవ్వాలన్నది ప్రభుత్వం ఉద్దేశం. ఇప్పుడు చైర్మన్ పదవీకాలాన్ని పొడిగించడంతో కొత్త కార్డుల జారీ ప్రక్రియ షెడ్యూలు ప్రకారం కొనసాగనున్నది. అక్రెడిటేషన్ కార్డుల జారీకి ఇప్పటికే విడుదల చేసిన జీవోలోని నిబంధనలు విమర్శలకు దారితీయడం, నిత్య నిరసనలతో వివాదాస్పదం కావడంతో వాటిని సవరించే అవకాశాలున్నట్లు జర్నలిస్టుల్లో చర్చ మొదలైంది. చైర్మన్గా శ్రీనివాసరెడ్డి నియామకం (ఎక్స్ టెన్షన్)తో ఎలాంటి మార్పులు జరుగుతాయన్నది ఆసక్తికరం.

## యూట్యూబర్ కోమలి ఆత్మహత్య

-మొదటిపేజీ తరువాయి



వీడియోలు చేస్తుంది. అయితే కోమలి మూడేళ్లుగా మరో యుట్యూబర్ అఖిల్ రెడ్డితో ప్రేమలో ఉంది. అఖిల్ సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ.. యూట్యూబర్లో వీడియోలు చేస్తున్నాడు. ఇద్దరి మధ్య విభేదాలతో ఏడాది క్రితం బ్రేకప్ అయ్యింది. ఈ నేపథ్యంలో కొన్ని నెలల క్రితం కూడా కోమలి ఆత్మహత్యకి యత్నించింది. తాజాగా మరోసారి సూసైడ్ చేసుకుంది. కాగా.. తన బాయ్ ఫ్రెండ్తో కలిసి ఉండేలా చూడాలని మొక్కుతూ తిరుమల కాలినడకన వెళ్ళింది కోమలి. ప్రతీ మెట్టుకు బొట్టు పెడుతూ ఎక్కుతూ.. వీడియో పోస్ట్ చేసింది. ఇదే తన చివరి వీడియో! ఈ ఘటనతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

**కన్నీరు పెట్టిస్తున్న సూసైట్ నోట్**

కోమలి సూసైడ్ తర్వాత ఆమె ఫ్లాట్లో సూసైడ్ లెటర్ లభ్యమైంది. దీన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. "నేను ముందుకు సాగడానికి భయపడుతున్నాను.. ఎందుకంటే అతను తిరిగి వస్తే? వదిలేయాలి అని నాకు తెలుసు. అతను నా వాడు కాదు అని తెలుసు.. అతను నాతో ఉండడానికి కూడా ప్రయత్నించడం లేదు అని తెలుసు.. కానీ నా లోపల చిన్న భాగం ఇంకా ఎదురు చూస్తోంది.. ఇంకా ఆశిస్తోంది.. ఒక రోజు అతను నన్నే ఎంచుకుంటాడని నా మనసు ఊహిస్తోంది. అందుకే ముందుకు సాగడం అసాధ్యంగా అనిపిస్తోంది.. ఎందుకంటే నేను చివరికి వెనక్కి తిరిగి నడిచి వెళ్లిన క్షణంలో.. అతను తిరిగి వచ్చి నన్ను వెతికితే.." అని సూసైడ్ లెటర్లో రాసుకొచ్చింది.

**రాయదుర్గం పోలీస్ స్టేషన్ లో అఖిల్**

కోమలి ఆత్మహత్య నేపథ్యంలో అఖిల్ రాయదుర్గం పోలీసుల ఎదుట ప్రత్యక్షమయ్యాడు. దీంతో కోమలి స్నేహితులు వీడే కారణం అంటూ విరుచుకుపడ్డారు. కోమలి సూసైడ్ లెటర్ లో కూడా అఖిల్ పేరు ఉందని స్నేహితులు తెలిపారు. ఈ అంశంపై రాయదుర్గం సీఐ వెంకన్న మాట్లాడారు. "నిన్న ఉదయం మాకు కాల్ వచ్చింది. చిత్రపురి కాలనీలో వెళ్లి చూశాం.. ఒక ఫ్లాట్ లో కోమలి అనే యువతి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది.. చిత్రపురి కాలనీలోనే ఉండే.. అఖిల్ అనే యువకుడితో ప్రేమలో పడింది. ఆత్మహత్యకి అఖిల్ కారణం అని కోమలి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు.. దర్యాప్తు చేస్తున్నాం.. అఖిల్ కూడా మా ముందు వచ్చి హాజరయ్యాడు. కోమలి ప్రేమలో ఉన్నమాట వాస్తవమే కానీ.. విడిపోయాం అని చెప్తున్నాడు.. నేను వేరే యువతితో రిలేషన్లో ఉన్నాను. నన్ను వదిలేయ్ అని కోమలికి చెప్పాను.. కానీ తను వినకుండా ఇబ్బంది పెట్టింది అని అఖిల్ చెప్తున్నాడు. అఖిల్, కోమలి వ్యవహారం తల్లికి తెలుసు.. ఏడాది క్రితం తల్లి సమక్షంలోనే వీరిద్దరూ మాట్లాడుకున్నారు.. ఆత్మహత్యకి ముందు కోమలి తల్లికి మెసేజ్ చేసింది. ఐ లవ్ యూ మమ్మీ.. తమ్ముడిని బాగా చూసుకో జాగ్రత్త అని మెసేజ్ చేసింది." అని సీఐ వెల్లడించారు.

**కోమలి గురించి పక్కింటి వాళ్లు ఏం చెబుతున్నారంటే..?**

కోమలి ఎదురుగా ఉన్న ఫ్లాట్లోని ఓ మహిళ కోమలి మృతిపై కీలక వ్యాఖ్యలు చేశారు. "కోమలి మాకు తెలుసు. ఆ అమ్మాయి చాలా మంచిది. ఫ్రెండ్లీగా ఉండేది. అందరితో కలిసి ఉండేది. మా పిల్లలతో చాలా బాగా కలిసి పోయేది. మాతో ఫైనాన్షియల్, లవ్ ప్రాబ్లమ్ ఉన్నట్టు ఏ విషయాన్ని షేర్ చేసుకోలేదు. ఎవరో మోసం చేస్తే బాధ పడుతున్నట్లు కూడా ఎప్పుడూ కనిపించేది కాదు.. చాలా హ్యాపీగా, సంతోషంగా ఉండేది. కానీ ఏం జరిగింది? అనేది మాకు తెలియదు. సంక్రాతికి ముందు మేము టూర్కి వెళ్లాలనుకున్నాము. అరుణాచలం, తిరుపతి తిరగాలనుకున్నాం. తాను కూడా వస్తానంది. మేము వెళ్లే రోజు నైట్ మా ఇంటికి వచ్చింది. అదే లాస్ట్ నేను చూసింది." అని వివరించారు.

## యూట్యూబర్ అన్వేష్పై లుకౌట్ నోటీసులు

ప్రతిఘటన, హైదరాబాద్



ప్రపంచ పర్యాటకుడు, యూట్యూబర్ అన్వేష్ పై పంజాగుట్ట పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఇటీవల ఆయన విడుదల చేసిన ఒక వీడియోలో అసభ్యకరమైన పదజాలాన్ని ఉపయోగించినట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. సోషల్ మీడియా వేదికగా చేసిన ఆ వ్యాఖ్యలు సమాజంలో వివాదాస్పదంగా మారడంతో కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. ఈ వ్యవహారంపై స్పందించిన పంజాగుట్ట పోలీస్ అధికారులు, అన్వేష్ చేసిన వ్యాఖ్యలు చట్టపరంగా అభ్యంతరకరంగా ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం ఆయన విదేశాల్లో ఉండడంతో దేశంలోకి ప్రవేశించిన వెంటనే అదుపులోకి తీసుకునేలా లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఇటీవల అన్వేష్ తన సోషల్ మీడియా ద్వారా వీడియో విడుదల చేసి.. తనకు రెండు ఇన్స్టాగ్రామ్ అకౌంట్లు, రెండు యూట్యూబ్ ఛానల్స్ ఉన్నాయని వెల్లడించారు. ఇందులో ఆయన ప్రధాన అకౌంట్ను ఇంస్టాగ్రామ్ బ్లాక్ చేసినట్లు తెలిసింది. దీనిపై కూడా పోలీసులు దృష్టి సారించారు.

**యూట్యూబ్ ఛానల్స్ బ్లాక్?**

వివాదాస్పద వీడియోలతో వార్తల్లో నిలుస్తున్న యూట్యూబర్ అన్వేష్కు ఉచ్చు బిగుస్తోంది, అభ్యంతరకరమైన పదజాలం వాడుతూ, సామాజిక నిబంధనలను ఉల్లంఘిస్తున్నాడనే ఆరోపణలతో పంజాగుట్ట పోలీసులు ఇప్పుడు అతడి డిజిటల్ సామ్రాజ్యాన్ని కుప్పకూల్చేందుకు సిద్ధమయ్యారు. తాజాగా అన్వేష్కు చెందిన సోషల్ మీడియా ఖాతాలను శాశ్వతంగా నిలిపివేయాలని పోలీసులు నిర్ణయించారు. అన్వేష్ తన వీడియోల ద్వారా అసభ్యకరమైన ప్రవర్తనను ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు, అతడి అకౌంట్లను బ్లాక్ చేయాల్సిందిగా సంబంధిత సంస్థలకు లేఖలు రాయనున్నారు. అన్వేష్కు చెందిన రెండు ఇన్స్టాగ్రామ్ ఖాతాలు, రెండు యూట్యూబ్ ఛానళ్లను తక్షణమే నిలిపివేయాలని పోలీసులు కోరనున్నారు. రాష్ట్ర సైబర్ క్రైమ్ విభాగంతో పాటు పంజాగుట్ట ఏసీపీ కార్యాలయం నుండి ఈ మేరకు రెండు వేర్వేరు లేఖలను ఆయా ప్లాట్ఫామ్ల ప్రతినిధులకు పంపాలని అధికారులు నిర్ణయించారు.

**నన్ను ఎవరూ ఏమీ చేయలేరు అంటూ..**

ఇప్పటికే అన్వేష్పై పంజాగుట్ట పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే, చట్టపరమైన చర్యలు మొదలైనప్పటికీ అన్వేష్ ఏమాత్రం తగ్గడం లేదు. "నన్ను ఎవరూ ఏమీ చేయలేరు" అంటూ ఇటీవల ఆయన ఒక వీడియో విడుదల చేయడం పోలీసుల ఆగ్రహానికి కారణమైంది. తన ఒక ఇన్స్టాగ్రామ్ అకౌంట్ బ్లాక్ అయినప్పటికీ, తనకు మరిన్ని ప్రత్యామ్నాయ ఖాతాలు ఉన్నాయంటూ ఆయన సవాల్ విసరడం గమనార్హం. గతంలో కూడా అన్వేష్ చేసిన కొన్ని వీడియోలు వివాదాస్పదంగా మారాయి. అసభ్యకరమైన పదజాలం వాడుతూ సమాజంపై తప్పుడు ప్రభావం చూపిస్తున్నాడనే ఫిర్యాదులు రావడంతో పోలీసులు ఈ కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. లుకౌట్ నోటీసులతో పాటు ఇప్పుడు డిజిటల్ అకౌంట్లను కూడా మూసివేయిస్తుండటంతో అన్వేష్కు ఇకపై తన అభిప్రాయాలను పంచుకోవడానికి వేదికలు లేకుండా చేసేందుకు పోలీసులు పక్కా స్కెచ్ వేశారు.

## మల్లన్న దర్శనం కోసం వస్తే ప్రాణాలు బలి చేస్తారా?

**కుమ్మెర రెండు నెలల శిశువు హత్యపై కేటీఆర్ ఫైర్!**

**బాధిత కుటుంబానికి రూ.కోటి పరిహారం ఇవ్వాలి**



ప్రతిఘటన, నాగర్కర్నూల్

జిల్లాలోని కుమ్మెర గ్రామంలో రెండు నెలల శిశువును హత్యచేసిన దోషులందరినీ అరెస్టు చేయాలని, బాధిత కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం అందించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...ఈ సంఘటన మాటలకు అందని మహావిషాదమని, మాయని మచ్చ అని, రాజకీయాలకు అతీతంగా స్పందించాల్సి ఉందన్నారు.బాధిత కుటుంబానికి పార్టీ తరపున 10లక్షలతో ఇల్లు నిర్మిస్తామన్నారు. అలాగే లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నని, ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మల్లన్న దర్శనం కోసం వస్తే ప్రాణాలను బలితీస్తారా అని ప్రశ్నించారు. ఏ శతాబ్దంలో మనం ఉన్నామో గుర్తించుకోవాలని అన్నారు. హంతకులకు అండగా ఉన్న ఎవరినైనా సీఎం, ఎంపీ, ఎమ్మెల్యే స్పందించి శిక్షించాలన్నారు. పోలీసులు బాధితులకు అండగా ఉండకపోవడం దుర్మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, జైపాల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి కేటీఆర్ పూలమాల వేసి నివాళి అర్పించారు.

## మీ మద్దతు ఎవరికి..?

-మొదటిపేజీ తరువాయి

9 నొక్కండి, హరీష్ రావు అయితే 4 నొక్కండి, ఇద్దరికి కాదు అయితే 2 నొక్కండి... అంటూ కాల్స్ వస్తుండటం టాక్ ఆఫ్ సిద్దిపేటగా మారింది. కవిత పోటీకి సిద్ధం అని చెప్పిన తర్వాతనే... సిద్దిపేటలోని ప్రజలకు కాల్ చేస్తుండటంతో ప్రజల అభిప్రాయాలు తెలుసుకొనే ప్రయత్నం చేస్తున్నట్టు తెలుస్తున్నది

**ఇఫ్తార్ విందులతో కవిత ఎంట్రీ**

హరీష్ రావులాంటి బలమైన లీడర్కు సవాలు విసిరి సిద్దిపేట బరిలో ఉంటానని చెప్పిన కవిత... పక్కా వ్యూహంతో ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్టు తెలుస్తున్నది. రెండున్నరేళ్ల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే ఆమె క్షేత్రస్థాయిలో పని చేయాలని చూస్తున్నారు. అందుకు వివిధ పద్ధతుల్లో సర్వేలను నిర్వహిస్తున్నట్టు సమాచారం. అంతేకాకుండా రానున్న రోజుల్లో సిద్దిపేటలో క్షేత్రస్థాయిలో కుడా కార్యక్రమాలను నిర్వహించేందుకు సిద్ధమైనట్టు తెలుస్తుంది. అందులో భాగంగా రంజాన్ మాసం సందర్భంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాల్లో ముస్లిం మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అందులో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లాకు సంబంధించిన ఇఫ్తార్ విందును సిద్దిపేట పట్టణంలో ఏర్పాటు చేసి కవిత హాజరు కానున్నారని సమాచారం. తరచూ సిద్దిపేటలో పర్యటించడంతో పాటు, పార్టీ ప్రకటన తర్వాత మరింత స్పీడ్ పెంచే ఆలోచనలో ఉన్నట్టు చర్చ నడుస్తోంది.

**కేసీఆర్ కుటుంబానికి కంచుకోట**

హరీశ్రావు రాజకీయాల్లోకి వచ్చింది మొదలు సిద్దిపేట నుంచే పోటీ చేస్తున్నారు. మొదటిసారి 2004 ఉప ఎన్నికలో పోటీ చేసి గెలిచారు. అప్పటి నుంచి అదే నియోజకవర్గంలో వరుస విజయాలు సాధిస్తున్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో వేరే ఏ పార్టీకి అవకాశం ఇవ్వకుశీడా వరుసగా ఏడుసార్లు హరీశ్రావు గెలిచారు. నియోజకవర్గంలో రాజకీయంగా తనకు ప్రత్యర్థులు అనేవారే లేకుండా అందనంత దూరంలోనే ఉన్నాడు. అలాగే కేసీఆర్ రాజకీయ రంగ ప్రవేశం చేసింది మొదలు సిద్దిపేట నియోజకవర్గంలోనే. కేసీఆర్ కుటుంబం తప్ప వేరే వారు గెలిచిన దాఖలాలు లేవు. ఫస్ట్ టైమ్ 1985లో టీడీపీ నుంచి గెలిచిన కేసీఆర్ వరుసగా నాలుగు సార్లు విజయం సాధించాడు. అలా గత నలబై యేళ్లుగా సిద్దిపేటలో కేసీఆర్ లేదా హరీష్ రావు మాత్రమే ఎన్నికల్లో వరుస విజయాలు సాధించారు.

**నాలుగు దశాబ్దాలుగా కేసీఆర్ కుటుంబానికే పట్టం**

గత నలభై యేళ్లుగా ప్రత్యర్థులుగా ఎవరున్నా కేసీఆర్ కుటుంబం వైపే సిద్దిపేట ప్రజలు నిలిచారు. అలాంటిది అనూహ్యంగా కేసీఆర్ కుటుంబంలోని ఇద్దరి మధ్య పోటీ ఉంటే ఏమౌతుందనే అంశంపై స్థానికంగా చర్చ జరుగుతుంది. అంతేకాకుండా కేసీఆర్, హరీశ్ రావులకు మాత్రమే కాక బీఆర్ఎస్ పార్టీకే కంచుకోటగా ఉన్న సిద్దిపేటలో కొత్త పార్టీ పెట్టి కవిత పోటీ చేస్తానని అనడంతో తెలంగాణ వ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది. సిద్దిపేట ఫస్ట్ చాయిస్ అని ప్రకటించడంతో 'హరీశ్రావు వర్సెస్ కవిత'గా భవిష్యత్తులో బిగ్ ఫైట్ కు దారితీయనుందా అని మాట్లాడుకుంటున్నారు. కేసీఆర్ కూతురు ఒకవైపు, మేనల్లుడు మరో వైపు బరిలో ఉంటే సిద్దిపేట ప్రజలు ఏ తీర్పు ఇస్తారో తెలియాలంటే ఎన్నికల వరకు వేచి చూడక తప్పదు.

## బీఆర్ఎస్ అప్పులు రేవంత్ మెడకు..

-మొదటిపేజీ తరువాయి

పెరగకపోయినా పాత అప్పుల్ని తీర్చడంపై ఫోకస్ పెట్టింది. ఫలితంగా వడ్డీ భారం కూడా తగ్గేందుకు దోహదపడింది. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పలు సందర్భాల్లో కాళేశ్వరం ప్రాజెక్టు కోసం గత ప్రభుత్వం చేసిన అప్పులపై చాలా తీవ్ర స్థాయిలోనే విమర్శలు చేశారు. తెలంగాణ ఏర్పడిన సమయంలో మిగులు బడ్జెట్తో రాష్ట్రాన్ని కేసీఆర్కు అప్పగిస్తే పదేండ్ల తర్వాత కాంగ్రెస్కు అప్పుల రాష్ట్రాన్ని అప్పగించారని వ్యాఖ్యానించారు.

**పాత అప్పులు తీర్చేందుకు కొత్త అప్పులు :**

ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వు బ్యాంకు నుంచి ఓపెన్ మార్కెట్ బారోయింగ్స్ పేరుతో ఎడాపెడా అప్పులు చేస్తున్నదని, రెండేండ్లలోనే లక్షన్నర కోట్ల రూపాయల అప్పు చేసిందని బీఆర్ఎస్ నేత కేటీఆర్ రెగ్యులర్గా కామెంట్ చేస్తున్నారు. కానీ రెండేండ్లలోనే కాళేశ్వరం అప్పుల్లో రూ. 46,962 కోట్ల మేర 'అసలు'ను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చేసింది. దీనికి కారణం గత ప్రభుత్వం ఎక్కువ వడ్డీకి బ్యాంకుల నుంచి ద్రవ్య సంస్థల నుంచి రుణాలను తీసుకోవడమే. ఆంధ్రాబ్యాంక్ (ఇప్పుడు యూనియన్ బ్యాంక్ గా మారింది.), పంజాబ్ నేషనల్ బ్యాంక్, నాబార్డ్ , పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ , రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ తదితర సంస్థల నుంచి గత ప్రభుత్వం సుమారు రూ. 84 వేల కోట్ల మేర రుణాన్ని తీసుకున్నది. 'అసలు'ను తీర్చడం ద్వారా ప్రతి నెలా లేదా ప్రతీ త్రైమాసికానికి చెల్లించాల్సిన వడ్డీ భారం తగ్గుతుందన్నది ప్రస్తుత ప్రభుత్వ భావన.

**ఒక్క నెలలోనే రూ. 417.34 కోట్ల వడ్డీ పేమెంట్ :**

ఒకవైపు రుణ భారాన్ని తగ్గించుకుంటూనే మరోవైపు వడ్డీ భారాన్ని కూడా తగ్గించుకుంటున్నది రాష్ట్ర సర్కార్. ఒక్క నెలలోనే రూ. 417.34 కోట్ల మేర పాత అప్పులపై వడ్డీని చెల్లించింది. కాళేశ్వరం ప్రాజెక్టును గత ప్రభుత్వం టాప్ ప్రయారిటీతో నిర్మించినా మూడు బ్యారేజీలు డ్యామేజ్ కావడంతో 2023 నుంచి సాగునీటి అవసరాలు తీరడంలేదు. ఆ ప్రాజెక్టు, మూడు బ్యారేజీలు నిరుపయోగంగా ఉన్నా పాత అప్పులను చెల్లించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై పడింది. కొన్ని సంక్షేమ పథకాలకు నిధుల కొరత ఏర్పడినా పాత అప్పుల భారాన్ని తగ్గించుకోవాల్సి వస్తున్నది. రానున్న బడ్జెట్లో పాత అప్పులను తీర్చేందుకు ఎంత మొత్తంలో నిధులను కేటాయిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

**గత ప్రభుత్వం చేసిన అప్పులు తీరింది ఇలా : (కోట్ల రూ.లలో)**

| సంవత్సరం | తీర్చిన అప్పు |
|---|---|
| 2020 | 1,487.98 |
| 2021 | 3,364.65 |
| 2022 | 9,077.01 |
| 2023 | 11,873.70 |
| 2024 | 13,388.71 |
| 2025 | 33,574.11 |

**జనవరి నెలలో కట్టిన వడ్డీ : (కోట్ల రూ.లలో)**

| | |
|---|---|
| పంజాబ్ బ్యాంక్కు | 77.69 |
| యూనియన్ బ్యాంక్కు | 51.24 |
| బరోడా బ్యాంక్కు | 15.00 |
| పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్కు | 273.41 |

## అనిల్ అంబానీకి ఈడీ షాక్

-మొదటిపేజీ తరువాయి

ఆస్తులను ఈడీ తన పరిధిలోకి తీసుకుంది.

**అక్రమ నిధుల మళ్లింపుపై సిబిఐ నిఘా**

ఈ మొత్తం వ్యవహారం వెనుక వేల కోట్ల రూపాయల బ్యాంకు రుణాల కుంభకోణం దాగి ఉందని దర్యాప్తు సంస్థలు భావిస్తున్నాయి. అనిల్ గ్రూప్ కంపెనీలు వివిధ బ్యాంకుల నుంచి పొందిన రుణాలను నిర్దేశించిన ప్రయోజనాల కోసం కాకుండా ఇతర అవసరాలకు అక్రమంగా మళ్లించాయని సీబీఐ ప్రాథమిక విచారణలో గుర్తించింది. కేంద్ర దర్యాప్తు సంస్థ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ, నిధులు ఎక్కడికి చేరాయనే అంశంపై దృష్టి సారించింది. రిలయన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ సహా గ్రూప్లోని పలు కీలక సంస్థల నుంచి సుమారు రూ.17 వేల కోట్లకు పైగా నిధులను నిబంధనలకు విరుద్ధంగా విదేశాలకు లేదా ఇతర డొల్ల కంపెనీలకు తరలించారనే ఆరోపణలపై తీవ్రస్థాయిలో సోదాలు నిర్వహించారు.

**విస్తృత సోదాలు.. పక్కా ఆధారాలు**

గతేడాది జూలై నెలలో రిలయన్స్ గ్రూప్కు చెందిన సుమారు 50 కంపెనీల కార్యాలయాల్లో, 35 భౌగోళిక ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు జరిగాయి. ఈ సోదాల్లో అనిల్ అంబానీకి అత్యంత సన్నిహితులైన 25 మందిని ప్రశ్నించడమే కాకుండా, కీలకమైన డిజిటల్ పత్రాలను, డైరీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో సేకరించిన సాక్ష్యాధారాలు నిధుల అక్రమ రవాణా జరిగినట్లు బలమైన సంకేతాలు ఇవ్వడంతో, ఉన్నతాధికారులు ఆస్తుల జప్తు దిశగా అడుగులు వేశారు.

ప్రతిఘటన
తెలుగు దిన పత్రిక
గురువారం 26 ఫిబ్రవరి 2026


# సంపాదకీయం

## కార్మికులను కాలరాసే

# కొత్త కోడ్‌లు

కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాల స్థానంలో నాలుగు కార్మిక కోడ్లను అమల్లోకి తెస్తూ, 'ఇది స్వతంత్రం వచ్చిన తర్వాత కార్మికులకు అత్యంత మేలుచేసే కార్మిక అనుకూల సంస్కరణలు'గా ప్రచారం చేస్తున్నది. ఈ కోడ్లతో కార్మిక చట్టాలలో ఉన్న సంక్లిష్టతను తొలగిస్తూ, పెట్టుబడులను ఆకర్షించడానికి సామాజిక భద్రతను విస్తృతంగా అందించడానికని ఊదరగొడుతున్నది. సరళతరం పేరుతో తీసుకువచ్చిన ఈ కోడ్లు ఏళ్ల తరబడి దేశంలోని రెక్కాడితే డొక్కాడని కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మికుల చట్టాలతో పాటు హక్కులను కాలరాస్తున్నాయి. ఉద్యోగ భద్రతను గాలిలో దీపంలో నిలబెడుతున్నాయి. కార్మిక సంఘాలను బలహీనపరిచేలా, అసంఘటిత రంగ కార్మికులను పెంచేలాగా ఉపయోగ పడుతున్నాయి. ప్రమాదంలో ఉద్యోగ భద్రత కంపెనీలకు, పారిశ్రామిక అధిపతిలకు కార్మికుల తొలగింపులను ఇవి సులభతరం చేస్తున్నాయి. పారిశ్రామిక సంబంధాల కోడ్‌లో ఇప్పటి వరకు లే ఆఫ్ ప్రకటించడానికి వందమంది కార్మికులు అంతకంటే ఎక్కువ ఉండే పరిశ్రమలకు ప్రభుత్వ అనుమతి అవసరం. కానీ, ఈ పరిమితిని మూడువందల మంది కార్మికులకు పెంచడం ద్వారా కోట్ల మంది కార్మికులకు సామాజిక రక్షణకు దూరమయ్యారు. అనేక రంగాలలో పరిమిత కాల నియామకాలను ఈ కోడ్లు అనుమతిస్తుంది. అనగా శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగాల నియామకాలను నిరుత్సాహపరిచి కార్మికుల ఉద్యోగ భద్రతను గాలికొదిలేశాయి. ఇది కార్మికులు బేరమాడే శక్తి నుండి నిర్వీర్యం చేస్తుంది. నిరంతరం ఉద్యోగ భద్రతపై భయంతో బానిసలాగా పనిచేయాల్సిన పరిస్థితులలోకి కార్మికులను నెట్టే ప్రమాదం ఉంది. నాణ్యమైన ఉద్యోగ నియామకాల స్థానంలో ఇటువంటి నిబంధనలు ఉద్యోగభద్రత లేని పొరుగుసేవల నియామకాలను మరింత వేగవంతం చేస్తుంది. సమ్మె హక్కు, సంఘాల ఏర్పాటుపై ఆంక్షలు కార్మికులు వారి న్యాయమైన కోర్కెల కోసం అనేక రకాల ప్రయత్నాల తర్వాత చివరి ఆయుధంగా సమ్మెను ప్రయోగించి వారి హక్కులను కాపాడుకునే ప్రయత్నం చేస్తారు. అటువంటి బలమైన ఆయుధం కార్మికుల చేతి నుండి దూరం చేయడమే లక్ష్యంగా ఈ చట్టాలు రూపొందించారు. సమ్మె నోటీసు ఇచ్చిన పద్నాలుగు రోజులకు తర్వాత మాత్రమే సమ్మెకు వెళ్లాలనే నిబంధన విధించారు. ఈ కాలంలో కార్మికుల డిమాండ్లపై కోర్టు కేసు ఉంటే సమ్మెకు వెళ్లడానికి నిరాకరిస్తుంది. ఈ పేరుతో యాజ మాన్యాలు కోర్టుల ద్వారా సమ్మెహక్కును నిర్వీర్యం చేస్తాయి. యాభైశాతం మంది పైగా కార్మికులు సెలవులోకి వెళ్లడాన్ని సమ్మెగా పున: నిర్వ చించడం ద్వారా కార్మికులను జాతీయస్థాయి సార్వత్రిక సమ్మె పాల్గొనడానికి, అదేవిధంగా సమ్మెకు మద్దతుగా ఇతర వర్గాల వారు పాల్గొనడాన్ని నిలుపుదల చేస్తుంది. దీనితో సమ్మెహక్కు అనే కార్మికుల బలమైన ఆయుధం యజమానుల చేతిలో కీలుబొమ్మగా మారి కార్మి కులు బేరమాడే శక్తిని నిర్వీర్యంచేసి కట్టు బానిసలుగా మార్చే ప్రమాదం ఉంది. గిగ్ కార్మికులను గుర్తింపు ఇవ్వడం ద్వారా రక్షణ పరిధిలోకి తీసుకురావడం చారిత్రాత్మక నిర్ణయంగా పాలకులు చేస్తున్న ప్రచారం బూటకంగా మారింది. వాస్తవానికి గిగ్, ప్లాట్ ఫామ్ కార్మికులకు సామాజిక భద్రత పథకాలకు, పెన్షన్లకు, ఆరోగ్య పథకాలకు సంబంధించిన నిధులకు యజమాని నుండి ఎటువంటి చెల్లింపు లేకుండా చేస్తుంది. మహిళా కార్మికులకు రాత్రి సమయంలో పనిచేయడానికి లేబర్‌కోడ్స్ సహకరిస్తాయి. సరైన రక్షణ చర్యలను రవాణా సదుపాయాలని, గ్రీవెన్స్ యంత్రాంగాలను ఏర్పరచకుండా దీన్ని అమలు చేయడమంటే మహిళలను మరింత ప్రమాదంలో పెట్టడమే. కార్మికుల నిరసనలు, పారిశ్రామికవేత్తలు అనుకూల ప్రచారాలు, అంతర్జాతీయ పెట్టుబడి దారులు ఈ చట్టాలను అత్యంత అనుకూల సంస్కరణలుగా ఆకాశానికెత్తుతున్నాయి ఈ దేశ సంపద సృష్టికర్తలైన కోట్లకొలది కార్మికులు, వారి ప్రతినిధి సంఘాలు ఈ చట్టాలను కార్మిక వ్యతిరేక చట్టాలుగా రద్దు చేయాలని విధిగా పోరాటాలు చేస్తున్నాయి. అంటే, ఇవి ఎవరి ప్రయోజనం కోసమో స్పష్టమవుతుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్మికుల ఈజ్ ఆఫ్ లివింగ్‌ని బలిపెట్టడం ద్వారా ఈ పాలకులు సంపద సృష్టికర్తలైనా కోట్లాది మంది కార్మికుల వైపు కాకుండా పెట్టుబడిదారులవైపు ఒరిగిపోయారనేది స్పష్టం. 1920 నుండి దేశంలోని కార్మికులు ఐక్యంగా వారి హక్కుల కోసం పోరాటం చేసి అనేక విజయాలను సాధించారు. రైతు వ్యతిరేక నల్లచట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ నడివీధిలో నిలబడి చట్టాలను రద్దు చేయించారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో పోరాడితేనే కార్మికుల హక్కులు రక్షించబడతాయి.

# తొట్టతొలి భారతీయ వైద్యురాలు



ఆనందీబాయి గోపాల్‌రావ్ జోషి మొదటి భారతీయ మహిళా వైద్యులలో ఒకరు. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో మెడిసిన్ పట్టభద్రులు కావడంతో పాటు, స్నాతకోత్తర విద్య ( పోస్ట్ గ్రాడ్యుయేషన్) పూర్తి చేసిన భారతీయ సంతతికి చెందిన మొదటి మహిళ ఆమె. భారత దేశం నుండి అమెరికన్ గడ్డపై అడుగు పెట్టిన మొదటి మహిళ కూడా ఆమెనే అని భావిస్తారు. ఆనందీ గోపాల్ జోషి లేదా ఆనందీబాయి జోషి (మార్చి 31, 1865 – ఫిబ్రవరి 26, 1887) పూణే (మహారాష్ట్ర)లోని సనాతన సంపన్న బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. తల్లిదండ్రులు యమున అని పేరు పెట్టారు. 9 సంవత్సరాల వయసులో దాదాపు ఇరవై సంవత్సరాలు పెద్దయిన గోపాల్ రావు జోషిని వివాహం చేసుకున్నారు. వివాహం తరువాత, ఆమె భర్త ఆమెకు ఆనందీబాయి అని పేరు పెట్టారు. గోపాల్ రావు, కళ్యాణ్ లో తపాలా గుమాస్తాగా పనిచేసేవారు. తరువాత, ఆయన అలీభాగ్, చివరకు కలకత్తా బదిలీ అయ్యారు. విద్య పట్ల ఆనందీబాయికి ఉన్న ఆసక్తి గమనించి, సంస్కృతం కంటే ఆంగ్ల భాష నేర్చుకోవడం ముఖ్యమని భావించారు. ఆంగ్లం నేర్చు కోవడానికి సహాయం చేశారు. 14 సంవత్సరాల వయస్సులో, ఆనందీబాయి ఒక బాలుడికి జన్మనిచ్చింది. అవసరమైన వైద్య సంరక్షణ అందుబాటులో లేకపోవడంతో బాలుడు పది రోజుల్లో చనిపోయాడు. ఈ సంఘటన ఆనందీబాయి జీవితంలో ఒక మలుపును తీసుకొచ్చింది. ఆమె వైద్యురాలు కావడానికి ప్రేరణనిచ్చింది. గోపాల్ రావు సామాజిక భావాలు కలిగిన వ్యక్తి. విద్య నేర్చుకోవడానికి ఆ రోజుల్లో ఆనాటి బ్రహ్మణుల కుటుంబాలలో మహిళలకు పరిమితులు ఉండేవి. విదేశాలకు బ్రాహ్మణులు వెళ్లడం నిషేధమైన కాలమది. అయినా ఆమె భర్త తన భార్య వైద్య శాస్త్రాన్ని అభ్యసించడానికి ప్రోత్సహించాడు. ఆమెకు అమెరికాలో విశ్వ విద్యాలయం ప్రవేశం కొరకు ప్రయత్నాలు సాగించారు. 1880 లో, అయన రాయల్ విల్డర్ (ఒక ప్రసిద్ధ అమెరికన్ మిషనరీ) కు వ్రాసిన లేఖలో ఆనందీబాయికి యునైటెడ్ స్టేట్స్‌లో వైద్య అధ్యయనం చేయడానికి గల ఆసక్తిని పేర్కొంటూ, తన కోసం అమెరికాలో సరైన ఉద్యోగానికై అభ్యర్థించారు. ఇద్దరు ఆలుమగలు క్రైస్తవ మతం స్వీకరిస్తే సహాయం చేయగలనని విల్డర్ ప్రతిపాదించాడు. అయితే ఈ ప్రతిపాదన జోషి దంపతులకు ఆమోదయోగ్యం కాలేదు. అయితే విల్డర్ ఈ ఉత్తరప్రత్యుత్తరాలను తన సొంత పత్రికైన ప్రిన్స్టన్ మిషనరీ రివ్యూలో ప్రచురించాడు. రొస్సెల్, న్యూజెర్సీకి చెందిన థియోడెసియా కార్పెంటర్ అనే మహిళ తన దంత వైద్యుని కోసం ఎదురుచూస్తూ ఆయన కార్యాలయంలో యాధృచ్ఛికంగా సదరు పత్రికలో ఆనందీబాయి గురించి చదివింది. వైద్యవిద్య చదవాలన్న ఆనందీబాయి తపన, దాన్ని ప్రోత్సహిస్తున్న భర్త యొక్క వృత్తాంతం ఆమెను కదిలించింది. ఆనందీబాయికి ఉత్తరం వ్రాసి తాను ఆనందీబాయి అమెరికాలో ఉండటానికి వసతి సహాయం చేయగలనని ముందుకు వచ్చింది. కార్పెంటర్‌కు, ఆనందీబాయికి మధ్య అనేక విషయాలపై ఉత్తరప్రత్యుత్తరాలు నడిచాయి. వారు పరస్పరం సాగించిన ఉత్తర ప్రత్యుత్తరాలలో బాల్యవివాహం కారణంగా స్త్రీలు ఎదుర్కొంటున్న సమస్యలు కూడా ఒకటి కావటం విశేషం. " సెరంపోర్ కాలేజ్" హాలులో ఆనందీబాయి ఉపన్యసించిన సమయంలో తాను వైద్యవిద్యను అభ్యసించడానికి అమెరికా ఎందుకు వెళ్ళాలను కుంటుందో వెల్లడించారు. అనందీబాయి, ఆమె భర్త అనుభవించిన ఇబ్బందుల గురించి తన ఉపన్యాసంలో వివరించారు. భారత దేశంలో హిందూ మహిళా వైద్యురాళ్ల అవసరం గురించి, అలాగే ఆమె భారత దేశంలో మహిళా వైద్య కళాశాల ప్రారంభించడం తన లక్ష్యమని వివరించారు. అయితే తాను క్రైస్తవ మతాన్ని స్వీకరించనని మాత్రం నొక్కి వక్కాణించారు. ఆమె ఉపన్యాసం దేశవ్యాప్తంగా సంచలనం కలిగించింది. భారతదేశం నలుమూలల నుండి ఆర్థికసహాయం చేస్తామని సందేశాలు ఆమె అందుకున్నారు. ఆమె విద్యకు సహాయంగా అప్పటి భారత వైస్రాయి కూడా 200 రుపాయల ఆర్థికసాయం పంపారు. భర్తకు అమెరికాలో ఉద్యోగం లభించని కారణంగా అనందీబాయి మాత్రం ఒంటరిగా ఉన్నత విద్యాభ్యాసానికి అమెరికా వెళ్లారు. ఆనందీబాయి కలకత్తా నుండి న్యూయార్క్ వరకూ నౌకలో ప్రయాణం చేసారు. ఈ ప్రయాణంలో ఆమెకు తోడుగా ఇద్దరు ఆంగ్ల మహిళలు ఉన్నారు. విపరీతమైన వ్యతిరేకతల నడుమ ఆమె 1883 జూన్ మాసంలో వైద్య విద్యాభ్యాసానికి అమెరికాలో అడుగు పెట్టారు. 1883 జూన్ లో న్యూయార్క్‌లో ఈమెను స్వాగతించ డానికి కార్పెంటర్ వచ్చింది. అమెరికాలో మిసెస్ కార్పెంటర్ అతిథిగా ఆమె ఇంటికి చేరుకున్నారు. న్యూయార్క్ లో 1983లో థియోడిసియా కార్పెంటర్ ఆనందీబాయి బస, పోషణ బాధ్యత వహించింది. ఆనందీ, కార్పెంటర్ అత్యంత ఆత్మీయులుగా మారారు. కార్పెంటర్ ఆనందీబాయిని కుమార్తెగా భావించి అభిమానించింది. ఆనందిని చూసి కార్పెంటర్ విస్మయం చెందగా, అమెరికా వైవిధ్యం అనందినీని విస్మయ పరిచాయి. పెన్సిల్వేనియా మహిళా వైద్యకాలేజీలో వైద్యవిద్యకై ఆమె దరఖాస్తు చేసుకున్నారు. మొట్ట మొదటి మెడికల్ క్యాంప్ నిర్వహించిన పెంసెల్వేనియా మెడీకల్ కాలేజ్ వారికి ఆమె తనూ పాల్గొనేందుకై ఒక లేఖ వ్రాసారు. అదే ప్రపంచ మొట్టమొదటి మహిళా మెడికల్ క్యాంప్. (ఇది ప్రపంచంలోనే ఈ తరహా మొదటి కార్యక్రమం). రేచెల్ బాడ్లీ, కాలేజీ డీన్, ఆమెకు ఈ విద్యా కోర్సుకై అర్హతను ఇచ్చారు. ఫిలడెల్ఫియా విశ్వ విద్యాలయంలో ఆమెను వదిలిన సందర్భంలో కార్పెంటర్ పసిపిల్లలా విలపించడం వారి మధ్య అనుబంధాన్ని తెలియ జేస్తుంది. కాలేజీ సెక్రెటరీ, సూపరింటెండెంట్ సుదూరం నుండి విద్యాభ్యాసానికి వచ్చిన ఆనందీ గోపాలును చూసి ప్రభావితమై ఆమెకు అక్కడ ఉన్న 3 సంవత్సరాలు 600 అమెరికన్ డాలర్లను ఉపకార వేతనం ఏర్పాటు చేసింది. 19వ యేట ఆమె తన వైద్య విద్యను ప్రారంభించారు. అయితే ఆమె అమెరికాలో ఎదుర్కొన్న ప్రధాన సమస్య శీతోష్ణస్థితి. అయినా ఆమెకు కాలేజి వారు ఏర్పాటు చేసిన గదిలో సరైన " ఫైర్ ప్లేస్ " లేనందున ఫైర్ ప్లేస్ నుండి అత్యధికంగా పొగరావడం వలన ఆమెకు చలి కాని లేక పొగ కాని భరించ వలసిన పరిస్థితి ఎదురైంది. రెండు సంవత్సరాల అమెరికా వాసం తరువాత ఆమెకు అపస్మారకం, తీవ్రజ్వరం అధికమైంది. అప్పుడు మొదలైన దగ్గు ఆమెను చివరి వరకు వదిలి పెట్టలేదు. ఆమె తీవ్ర ఆరోగ్య సమస్యలతో మూడు సంవత్సరాల ఉన్నత విద్యాభ్యాసం పూర్తిచేసి ఫైనల్ పరీక్షలు రాశారు. 1886 మార్చి 11 న ఆమె వైద్య విద్యలో డాక్టరేట్ సాధించింది. ఆమె పరిశోధనాంశం "ఆర్య హిందువులలో స్త్రీ జననాంగ – శిశు సంబంధిత వైద్యం". స్నాతకురాలయిన సందర్భంలో విక్టోరియా మహారాణి ఆమెకు శుభాకాంక్షలతో ఒక సందేశాన్ని పంపారు. ఆమె పట్టభద్రోత్సవంలో ఆమె భర్త కూడా పాల్గొన్నాడు. ఆ ఉత్సవంలో ఆమెను మొట్టమొదటి భారతీయ వైద్యురాలుగా పేర్కొనడం ఆమెకు మరపురాని అనుభూతిని కలుగజేదిందని ఆమె తన కథనాలలో పేర్కొన్నారు. ఆమె ఆరోగ్యం రోజుకు రోజుకు దిగ జారడంతో ఆమె భర్త ఆమెను ఫిలడెల్ఫియా స్త్రీల ఆసుపత్రిలో చేర్చారు. ఆమెకు క్షయ వ్యాధిగా నిర్ధారించ బడింది. అయినా వ్యాధి ఇంకా ఊపిరి తిత్తులను చేరలేదు. వైద్యులు ఆమెను భారత దేశానికి తిరిగి వెళ్ళమని సలహా ఇచ్చారు. అందుకు ఆమె అంగీకరించింది. కొల్హాపూరు సంస్థానంలో వైద్యురాలిగా పని చేయడానికి వచ్చిన అవకాశాన్ని స్వీకరించింది. భారత దేశానికి తిరుగు ప్రయాణం చేసే సమయంలో ఆనందీబాయి ఆరోగ్యం మరింత దిగజారింది. నౌకా ప్రయాణం చేసే సమయంలో ఆమెకు చికిత్స చేయడానికి వైద్యులు నిరాకరించారు. వైద్యులు చికిత్స చేయడానికి నిరాకరించడానికి కారణం ఆమె భారతీయురాలు కావడమే. 1886 చివరి భాగంలో, ఆనంది బాయి భారత దేశానికి తిరిగి వచ్చారు. దేశం ఆమెకు ఘనంగా స్వాగతం పలికింది. ఆమె కొల్హాపూర్ సంస్థానానికి వైద్యురాలిగా నియమించ బడింది. అల్బర్ట్ ఎడ్వర్డ్ వైద్య శాలలోని మహిళా వార్డుకు అధికారిణిగా బాధ్యతలను అప్పగించబడ్డాయి. కలకత్తా చేరిన తరువాత ఆనందీభాయి బలహీనత, నిరంతర తలనొప్పి, తరచూ జ్వరం, ఆయాసాలతో బాధ పడ్డారు. థియోడిసియా ఆమెకు అమెరికా నుండి ఔషధాలను పంపింది. తరువాత ఆమె ఆయుర్వేద చికిత్స కొరకు కజిన్ ఇంట్లో బసచేసింది. ఆయుర్వేద వైద్య నిపుణుడు ఆమె నౌకాయానం చేసి విదేశాలకు వెళ్ళి సంప్రదాయ సరిహద్దులు దాటినందుకు ఆమెకు చికిత్స చేయడానికి నిరాకరించాడు. భారత దేశానికి తిరిగి వచ్చిన ఒక్క సంవత్సరం లోపుగానే ఫిబ్రవరి 26, 1887 తేదీన 22 సంవత్సరాల చిరుత ప్రాయంలో ఆనందీభాయి వ్యాధి బాధతో తుదిశ్వాస విడిచారు. ఆనందీబాయి మరణానికి దేశం అంతటా విషాదం ఆవరించింది. సాంప్రదాయ హిందూ అంత్యక్రియల కర్మల ప్రకారం దహన సంస్కారాలు జరిగాయి. ఆనందీబాయి చితాభస్మం థియోడిసియా కార్పెంటర్ కు పంప బడింది. కార్పెంటర్ వాటిని పూకిప్సీ, న్యూయార్క్ లోని తమ కుటుంబ శ్మశాన వాటికలో భద్ర పరిచారు. ఆమె సమాధి శిలా ఫలకాన్ని ఈ శ్మశాన వాటికలో ఇప్పటికీ చూడవచ్చు. అమెరికాలో ప్రసిద్ధ స్త్రీవాద రచయిత, సంస్కరణకర్త అయిన కారోలైన్ వెల్స్ హీలీ డాల్ 1888లోనే ఆనందీబాయి ఆత్మ కథను వ్రాసింది. దూరదర్శన్ ఆనందీబాయి జీవితమును ఆధారముగా చేసుకొని తీసిన ధారావాహిక "ఆనందీ గోపాల్"ను ప్రసారం చేసింది. ఈ ధారా వాహికకు కమలాకర్ సారంగ్ దర్శకత్వం వహించారు. శ్రీకృష్ణ జనార్ధన జోషి తన మరాఠీ నవల "ఆనందీ గోపాల్"లో ఆనందీబాయి జీవితం లోని కొన్ని ఘటనలను పొందు పరిచారు. ఈ నవల ఆషా దామ్లే ద్వారా ఆంగ్లంలోకి సంక్షిప్త రూపంలో అనువాదం చేయ బడింది. అదే పేరుతో రాంజీ జోగ్లేకర్ ఒక నాటకాన్ని కూడా రూపొందించారు. బహుళ మీడియా సంస్థలు ఆమె జీవిత కథను సినిమాలు మరియు సీరియల్స్ లోకి స్వీకరించాయి. ఆనందీ గోపాల్ అనే మరాఠీ బయోపిక్ కూడా విడుదలైంది.

# మానవతావాది హేమలతా లవణం

జోగినీ దురాచార నిర్మూలన, నేరస్థుల సంస్కరణల కోసం అవిరళ కృషి జరిపిన మహిళా సంఘ సంస్కర్త, ప్రముఖ రచయిత్రి డాక్టర్ హేమలతా లవణం. స్వాతంత్ర్యానంతర భారత దేశంలో సంఘ సంస్కరణ ఉద్యమానికి అవిరళకృషి చేసిన ప్రముఖ సామాజిక సేవకురాలు. సంఘం విస్మృతులైన దళితులను, గిరిజనులను సంస్కరణోద్యమ అజెండాలో చేర్చి సమకాలీన భారత చరిత్రలో ఒక ప్రధాన మైలురాయిగా మిగిలారు. సుప్రసిద్ధ కవి గుఱ్ఱం జాషువా కుమార్తెగా, సంఘసేవకుడు గోపరాజు రామచంద్రరావు (గోరా) కోడలిగా, లవణానికి జీవన సహచరిగా, అన్నింటినీ మించి సాంఘిక సంస్కర్తగా చిరపరిచితులు ఆమె. ఆస్తికురాలిగా జీవితం ప్రారంభించి, వాస్తవికత, సంఘదృష్టి, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకున్న ఆమె నాస్తికురాలిగా మారారు. ప్రశ్నించే చైతన్యం, పరీక్షించే మనస్తత్వం, సమాజంలో అణగారిన ప్రజల అభ్యున్నతికి పాటుపడాలన్న తపన, దారిద్ర్యాన్ని, అసమానతలను తొలగించి తోటి మానవులకు తోడ్పడాలన్న ఆలోచన ఆమెను క్రొత్తపుంతలు తొక్కడానికి పురికొల్పాయి. తనలో నిహితమైన శక్తి సామర్థ్యాలను, సంఘ సంస్కరణాభిలాషను, సమాజ కళ్యాణ కార్యక్రమాలను పెంపొందించేందుకు ఆమె ముందడుగు వేశారు. స్టువర్టుపురం దొంగతనాలు వృత్తిగా జీవించిన కుటుంబాలను మంచి మార్గంలో పెట్టిన మనత హేమలతదే. హేమలతా లవణం (ఫిబ్రవరి 26, 1932 –మార్చి 20, 2008) గుంటూరు జిల్లా వినుకొండలో జాషువా మరియమ్మలకు 1932 సంవత్సరం ఫిబ్రవరి 26 న ఆఖరి సంతానంగా జన్మించారు. ఆమె ప్రాథమిక, మాధ్యమిక విద్య గుంటూరులో సాగింది. మద్రాసు క్వీన్స్ కళాశాలలో బి.ఏ బంగారు పతక గ్రహీత. నాస్తికత్వం, ప్రజాస్వామ్య విలువలు, గాంధేయ వాదం తదితర విలువలకు కట్టుబడిన గోరా కుమారుడు లవణంతో ఆమె వివాహం జరిగింది. వర్ణభేదాలను అతిక్రమించి జరిగిన ఆమె వివాహం అప్పట్లో సంచలనం కలిగించింది. వినోబా భావే భూదాన యాత్రలో ఆయనతో పాటు చంబల్ లోయలో పర్యటించి బందిపోటు దొంగల్లో మానసిక పరివర్తన తెచ్చేందుకు కృషిచే?శారు. 1961లో వాసవ్య విద్యాలయాన్ని స్థాపించి సమత, మమతల కోసం పాటు పడ్డారు. శ్రీకాకుళం, కృష్ణా జిల్లాల్లో ఆర్థిక సమతా మండలి అని సేవా సంస్థను స్థాపించి వెనుక బడిన వారిలో, నిమ్న కులాల్లో చైతన్యం కోసం పలు కార్యక్రమాలు చేపట్టారు. 1981లో కావలిలో 'నవవికాస్' అనే సంస్థను స్థాపించి దాని ద్వారా అణగారిన వర్గాలను ఆదుకొన్నారు. జోగినులను, వారి పిల్లలను ఆదుకోవడానికి 'సంస్కార్' చెల్లి నిలయం అనే సంస్థలు ఏర్పరచారు. అంధ విశ్వాసాలు 'బాణామతి' మహిళల జీవితాలను ధ్వంసం చేస్తోన్న వైనాన్ని గుర్తించి వాటిని ఆరోగ్య సమస్యగా గుర్తింప చేయడానికి కృషి చేశారు. రెండు వేలకు పైగా జోగినులను సంస్కరించడమే కాక ప్రభుత్వం చేత వారికి పొలాలు ఇప్పించి, జోగినులకు వివాహాలు జరిపించారు. సంస్కార్ సంస్థను స్థాపించి, నిజామాబాదు జిల్లాలో జోగినీ వ్యవస్థ నిర్మూలణకు ఆమె చేసిన కృషి ఫలితంగా "ఎన్టీ రామారావు ప్రభుత్వం జోగినీ వ్యవస్థ నిర్మూలణ చట్టాన్ని" తెచ్చింది. వర్ణాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించారు. బాలికల కోసం నిజామాబాద్ జిల్లా, గాంధారి గ్రామంలో ప్రత్యేక పాఠశాల నిర్మించారు. చైల్డ్ ఎట్ రిస్క్ (సి.ఎ.ఆర్) పేరుతో దొంగలు, తాగు బోతులు, వ్యభిచార వృత్తిలో కూరుకు పోయిన వారి పిల్లల కోసం సంస్కరణ కేంద్రం స్థాపించారు."గోరా కోడలు కావడం తన జీవితంలో జరిగిన గొప్ప విషయం" అనేవారు హేమలత. అప్పటి వరకు ఇంటి బాధ్యతలు చదువుకి మాత్రమే పరిమితమైన ఆమె బయటి ప్రపంచాన్ని చూసింది లవణంతో కలిసి చేసిన యాత్రల్లోనే. అయితే, అతి తక్కువ కాలంలోనే సంఘసేవికగా మారి పోగలగడం వెనుక ఆమెలో ఉన్న దయా గుణం, స్పందించే హృదయం కారణాలు అంటారు. జాషువా కావ్యాలు అందరికీ అందుబాటులో ఉండాలన్న దృఢసంకల్పంతో వాటన్నిట్నీ ముద్రించారు. స్వయంగా పలు ప్రక్రియల్లో రచనలు చేశారు. అహింసా మూర్తులు – అమర గాథలు, నేరస్థుల సంస్కరణం, జీవన ప్రభాతం, జాషువా కలం చెప్పిన కథ, మా నాన్నగారు, జీవన సాగరం, అనుభవ తరంగాలు, నేరస్తుల సంస్కరణ, తాయెత్తు – గమ్మత్తు, మృత్యోర్మా అమృతంగమయ వంటి పలు రచనలు చేసిన ఆమె 'జీవన ప్రభాతం' నవలకు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం పొందారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి ఆత్మగౌరవ పురస్కారం, కర్ణాటక ప్రభుత్వం నుంచి దేశస్నేహి పురస్కారం, అమెరికా నుంచి ఎథీయిస్ట్ ఎచీవ్‌మెంట్ అవార్డు, 2003 సంవత్సరానికి రెడ్ అండ్ వైట్ బ్రేవరి అవార్డు, సావిత్రి పూలే అవార్డు వంటివి ఎన్నో పొందారు. ఆంధ్ర, నాగార్జున విశ్వ విద్యాలయాల సిండికేట్ మెంబరుగా పనిచేశారు. స్టూవర్టుపురం దొంగల పునరావాసం – సంస్కరణ దురాచారంపై హేమలతా లవణం విశేషంగా కృషి చేశారు. 1977 దివిసీమ ఉప్పెనలో బాధితులకు పునరావాస సేవలందించారు. 1979లో ప్రకాశం, నెల్లూరు, 1996 తూర్పుగోదావరి జిల్లా తుపాను విపత్తు సమయంలో సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆమె సంఘ సేవికగా చేసిన కృషికి, రచనలకు తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్, తానా ఎచ్చీవ్‌మెంట్, వరల్డ్ ఎచ్చీవ్‌మెంట్ అవార్డులు అందుకున్నారు. మాజీ ముఖ్య మంత్రులు ఎన్టీఆర్, చంద్రబాబు నుంచి తెలుగు ఆత్మగౌరవ అవార్డులు తీసుకున్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి నుంచి ఉగాది పురస్కారాన్ని, అంబేద్కర్ శతజయంతి సందర్భంగా భీమరత్న అవార్డును పొందిన ఏకైక మహిళ హేమలత. గుఱ్ఱం జాషువా ఫౌండేషన్ స్థాపించి దేశంలో తొమ్మిది మంది కవులకు పురస్కారాలు అంద చేశారు.

ప్రతిఘటన
తెలుగు దిన పత్రిక

గురువారం 26
ఫిబ్రవరి 2026

## అవార్డు గ్రహీత కర్క నాగరాజుని అభినందించిన బండి రమేశ్



**ప్రతిఘటన, గోషామహల్ రిపోర్టర్ సంకర్షణ**

కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ ప్రాంతానికి చెందిన కూకట్ పల్లి నియోజకవర్గం ఐ.ఎన్.టీ.యు.సీ, పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కర్కనాగరాజు అత్యంత ప్రతిష్టాత్మకమైన వరల్డ్ అచివర్స్ అవార్డు – 2026 అందుకున్న సందర్భంగా బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి రమేశ్ మాట్లాడుతూ.. కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ ప్రాంతానికి చెందిన ఐ.ఎన్ టీ.యు.సీ, పీజేఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు కర్క నాగరాజు కు అత్యంత ప్రతిష్టాత్మకమైన వరల్డ్ అచివర్స్ అవార్డు – 2026 రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కర్క నాగరాజుని అభినందించారు. దేశ రాజధాని న్యూఢిల్లీ జనక్ పూరి హోటల్ హయత్ సెంట్రిక్‌లో జరిగిన కార్యక్రమంలో కర్క నాగరాజు కు అవార్డును భారత మాజీ క్రికెట్ ప్లేయర్ చేతన్ శర్మ చేతుల మీదుగా అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ సోషల్ సర్వీస్, ట్రేడ్ యూనియన్ లీడర్షిప్ కేటగియరీ లో ఎంపికయ్యారని వారు తెలిపారు. సామాజిక కార్యక్రమాలు, కార్మికుల సమస్యలు పరిష్కరిస్తూ ముందు ముందు మరిన్ని అవార్డులు అందుకోవాలని నాగరాజుకి సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కర్క పెంటయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కంటెస్టెడ్ కార్పొరేటర్ రఘు, తూము మనోజ్ కుమార్ , సంజీవరావు, సతీష్ రెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణ రహదారుల ఆక్రమణ సమస్యలపై కమిషనర్ చంద్రకళకు వినతి



**ప్రతిఘటన, మహేశ్వరం రిపోర్టర్ ముత్తయ్య**

దోమల వృద్ధి అధికమై ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తుక్కుగూడ మాజీ కౌన్సిలర్ సప్పిడి లావణ్య రాజు ముదిరాజ్ అన్నారు. తుక్కుగూడ ప్రాంతంలో దోమల వృద్ధితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దోమల నివారణకు ఫాగింగ్ చేయించాలని ఆయన స్థానిక నాయకులు ఉప్పునూతల శ్రీనివాస్, ఢిల్లీ విజయ్ కుమార్ లతో కలిసి కమిషనర్ చంద్రకళకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తుక్కుగూడ గ్రామంలో చాలా కాలంగా దోమల నివారణకు పాగింగ్ నిర్వహించకపోవడం వల్ల దోమల సంఖ్య అధికమై ప్రజలు తీవ్ర ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. దీనిపై తక్షణమే ఫాగింగ్ చేయించాలని కోరారు. అదే విధంగా తుక్కుగూడ మెయిన్ రోడ్ హెచ్ పీ పెట్రోల్ బంక్ గల్లి వద్ద ఫాస్ట్ ఫుడ్ స్టాళ్లు, టిఫిన్ సెంటర్లు రహదారిపై ఆక్రమణ చేసి ట్రాఫిక్ కు తీవ్రమైన అంతరాయం కలిగిస్తున్నారన్నారు. దీనివల్ల రోజు ట్రాఫిక్ జామ్ ఏర్పడుతూ ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. ఇంకా కొన్ని స్థానిక కంపెనీలు తమ బస్సులను మేయిన్ రోడ్ పక్కన ఆపడం వల్ల ట్రాఫిక్ పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందన్నారు. ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందన్నారు. వెంటనే పరిశీలించి, తగిన చర్యలు తీసుకొని దోమల నివారణకు ఫాగింగ్ చేయించి ట్రాఫిక్ అడ్డంకులను తొలగించడంపై అత్యవసర చర్యలు తీసుకోవాలని కోరారు.

## బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో శ్రీ స్వామి వారికి పాద పద్మార్చన సేవ

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతిఘటన బ్యూరో రిపోర్టర్ జంగిటి రవీందర్**





శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం ఫాల్గుణ మాసం శుక్ల పక్షం శిశిర ఋతువు నవమి బుధవారం కలియుగ ప్రత్యక్ష దైవమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి 108 బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో పాదపద్మార్చన సేవ ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రాతఃకాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ఠ దర్శనాన్ని చేయించారు. లోక కళ్యాణం కోసం శ్రీ సుదర్శన నారసింహ హవనం, అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా ఈరోజు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళ హారతులు సమర్పించారు. భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు.

# గుంతల రోడ్డుతో ప్రయాణం నరకం

## ప్రమాదాల బారిన పడుతున్న ద్విచక్ర వాహనదారులు



**ప్రతిఘటన, మహేశ్వరం రిపోర్టర్ ముత్తయ్య**

జల్పల్లి సర్కిల్ షాహిన్ నగర్ 63వ డివిజన్ కొత్తపేట ప్రధాన రహదారి అస్తవ్యస్తంగా మారింది. రోడ్డు గుంతల మయంగా మారడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కొత్తపేట కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. కొత్తపేట ప్రధాన రహదారి నుంచి నబిల్ కాలనీ మీదుగా బార్కస్ వెళ్లే రోడ్డు పెద్ద మర్రిచెట్టు సమీపంలో గుంతల మయంగా మారింది. అసలే గుంతల మయంగా ఉందంటే ప్రతి సంవత్సరం వర్షాలు పడ్డప్పుడు గుంతలు ఎక్కువగా ఏర్పడుతున్నాయి. దీంతో ద్విచక్ర వాహనాలు కూడ వెళ్ళలేని పరిస్థితి అని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఎంతో మంది గుంతల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తపేట ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు సీసీ రోడ్డు ఏర్పాటు చేయకపోవడంపై బస్తీ వాసులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి సీసీ రోడ్డు అభివృద్ధి చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

### సీసీ రోడ్డు ఏర్పాటు చేసి ప్రమాదాల బారి నుంచి ప్రజలను కాపాడాలి



బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హయంలో ఉస్మాన్ నగర్ నుంచి కొత్తపేట వరకు రూ. 2 కోట్ల తో సీసీ రోడ్డు అభివృద్ధి చేశారు. నబిల్ కాలనీ ముంపు సమస్య కోసం రూ. 6.5 కోట్లతో బాక్స్ డ్రైన్ అభివృద్ధి పనులు చేయించారు. ముంపు సమస్యను తీర్చారు. ఈ రోడ్డును కూడా అభివృద్ధి చేసే క్రమంలో ప్రభుత్వం మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇప్పటి వరకు కొత్తపేటలో చిన్న అభివృద్ధి పనులు కూడా చేయలేదు. కేవలం లక్షలతో చేసే అభివృద్ధి పనులు కూడా చేయలేదు. కనీసం రోడ్డుపై దృష్టి పెట్టి మరమ్మత్తు పనులు కూడా చేయలేదు. రోడ్డు అస్తవ్యస్థంగా ఉంది. ప్రతి సంవత్సరం వర్షాల ధాటికి రోడ్డు దెబ్బతింటుంది. దీంతో కొన్ని సంవత్సరాల నుండి రహదారులు గుంతల మయంగా మారుతున్నాయి. రోడ్డు పై వెళ్ళాలంటే వెళ్ళలేని పరిస్థితి. పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జల్పల్లి అధికారులకు ఇప్పటి వరకు 3 సార్లు వినతి పత్రం సమర్పించాను. అయినా స్పందన లేదు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలి

జల్పల్లి సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్
అబ్దుల్లా బిన్ గాలిబ్

# వికలాంగుల పెన్షన్ 6 వేలకు పెంచాలి

బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి ఐదు శాతం నిధులు కేటాయించాలి

ఎన్పీఆర్డీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా

జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురుపంగ ప్రకాష్, వనం ఉపేందర్

**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతిఘటన బ్యూరో రిపోర్టర్ జంగిటి రవీందర్**



వికలాంగుల పెన్షన్ 6 వేలకు పెంచి బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి ఐదు శాతం నిధులు కేటాయించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురుపంగ ప్రకాష్, వనం ఉపేందర్ లు డిమాండ్ చేశారు. బుధవారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వికలాంగుల పెన్షన్ 6 వేలు ఇస్తామని రెండు సంవత్సరాలు కావస్తున్న ఇంతవరకు పెన్షన్ గురించి ఆలోచన చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వికలాంగుల పరిరక్షణ చట్టం 2016 అమలు చేసి వికలాంగులకు సంక్షేమ పథకాలలో రాష్ట్ర బడ్జెట్లో ఐదు శాతం నిధులు కేటాయించాలన్నారు. గ్రామీణ ఉపాధి పథకాన్ని యధావిధిగా ఉంచాలని విబీ జీ రామ్ జీ స్కీమును రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వికలాంగులకు అందిస్తున్న సహాయ పరికరాల యందు నోటరీ అఫిడవిట్ రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి, ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, జిల్లా నాయకులు కీసర వెంకటరెడ్డి, గొడుగు దాసు, నాగు, నరసింహ, పున్న శ్రీధర్, శివగల రాములు, ఏషాల గోపి, పర్వతం సాలమ్మ, గర్దాసు సత్తయ్య, యాట చందు, హరిబాబు, మంచాల జనార్ధన్ పాల్గొన్నారు.

# కందనూలు గడ్డ మహేంద్ర నాథ్ గారు పుట్టిన గడ్డ

సామాజిక న్యాయానికి పర్యాయపదంగా నిలబడింది...

మానవత్వానికి మచ్చ తెచ్చిన దుర్మార్గులను వదిలి పెట్టొద్దు...

ధర్నాలో మాజీ మంత్రి కేటీఆర్ బిఆర్ఎస్ నుండి లక్ష రూపాయల సహాయం అందజేత

**ప్రతిఘటన,నాగర్ కర్నూల్ బ్యూరో విజయ్ కాంత్,**





కుమ్మెర గ్రామంలో జరిగిన సంఘటనకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తమ పార్టీ మద్దతును వారికి సంపూర్ణంగా బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇక్కడ జరిగినది మాటలకందని విషాదం, ఇక్కడ జరిగిన సంఘటన అటు మీడియా మీద ఇటు మన మీద ఉందన్నారు. అక్కడ జరిగిన సంఘటన ఏం అడిగింది,మల్లన్న దర్శనాన్ని అడిగింది తప్ప ఏమడిగిందని వారు అన్నారు. ఇంకా మనం ఏ శతాబ్దంలో ఉన్నాము కులాలు మతాలను అడ్డుపెట్టుకొని అధికారం అడ్డుపెట్టుకొని హత్య రాజకీయాల్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఏ ఒకరు ఆ ఒక్కరిని కాదు, ఈ సంఘటనకు పాల్పడిన వారు ఎవరైనా వాళ్లందరినీ నిందిస్తున్నాను అన్నారు. ఆ పసిగుడ్డు మీరెక్కిన గద్దెని అడిగిందా ? మల్లన్న దర్శనం మాత్రం అడిగింది అన్నారు. కులం పేరుతో దూషించడం కాకుండా గణేష్ మీద 20,25 మంది తన్నుతున్న క్రమంలో అన్నా ఈ పసి గుడ్డును చూసి వదిలిపెట్టండి అని ప్రాధేయపడ్డ,కాలితోని తన్ను తున్న మానవ మృగాల్ని చూస్తూ పోలీసు వాళ్ళు ఏం చేస్తున్నారని వారన్నారు.నేను వారికి అన్ని విధాలుగా అండ ఉంటా అంటే అవసరం లేదు వారికి శిక్ష పడేటట్లు చేయండి అని వారన్నారు అన్నారు. రెండేళ్ల పసిగుడ్డుకు కులం తెలుసా, మతం తెలుసా మనిషి పుట్టాక ఐదు నిమిషాలకు పుట్టేది కులం, ఐదు నిమిషాలకు పుట్టేది మతం అని వారన్నారు. స్థానిక ప్రజాప్రతి నిధులను నేను ఒకటే కోరుతూ ఉన్న వారెంతటివాడైన శిక్షించి తీరాలని వారు అన్నారు. ఈ కుటుంబంలో ఎవరైనా చదువుకున్న వారు ఉంటే వారికి ఒక ప్రభుత్వ ఉద్యోగం కోటి రూపాయల సహాయం అందజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సంఘటనలో మరణించిన పసి గుడ్డుకు కారణమైన వారిని జైల్లో వేయాలి లేకుంటే ఉరిశిక్ష వేయాలని వారు డిమాండ్ చేశారు. ఇక్కడికి వచ్చిన బీసీ సంఘాలకు, ఎస్సీ సంఘాలకు, బీఎస్పీ డిఎస్పి బిఆర్ఎస్, మరియు మందకృష్ణ అన్నకు,విశారదన్ మహారాజుకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ గడ్డ మహేంద్ర నాథ్ జన్మించిన గడ్డ గనుక సామాజిక న్యాయానికి పర్యాయపదంగా, కందనూలు గడ్డ ఉందన్నారు.ఈ సంఘటన జరిగిన ఏ పార్టీ వారైనా ఏ కులం వారైనా వారిని శిక్షించకతప్పదన్నారు. శిక్షించని ఎడలా శాసనసభల్లో చట్టసభల్లో ఈ విషయంపై నిలదీస్తామని వారన్నారు. ఈ కుటుంబానికి అండగా ఉంటూ పది లక్షలతో ఇల్లు నిర్మించి పాలు పొంగించి ఇస్తామన్నారు.ఇప్పుడు తక్షణసాయంగా లక్ష రూపాయలు వారి నుంచి తక్షణ సాయంగా అందజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో గోరేటి వెంకన్న ఎమ్మెల్సీ మాట్లాడుతూ, కుల మతాలు లేని కందనూలో ఇదొక విషాద సంఘటనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్, మాజీ మంత్రివర్యులు డాక్టర్ లక్ష్మారెడ్డి, మాజీ శాసనసభ్యులు అంజయ్య యాదవ్, మాజీ శాసనసభ్యులు జయపాల్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే బాల వెంకటేశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, గోలి శ్రీనివాస్ రెడ్డి వద్దిరాజు రవిచంద్ర, నల్లపునేని రవీంద్ర, ఎమ్మార్పీఎస్ నాయకులు దశరథం, కోళ్ల శివ,బీఎస్పీ నాయకులు అడ్వకేట్ రామచందర్ పృథ్వీ,డీఎస్పీ నాయకులు బిఆర్ఎస్ దళిత సంఘాల నాయకులు ,మహిళలలు అందరు పాల్గొన్నారు.

ప్రతిఘటన
తెలుగు దిన పత్రిక
గురువారం 26
ఫిబ్రవరి 2026

## ఔట్సోర్సింగ్ ఉద్యోగి హఠాన్మరణం

ప్రతిఘటన,నాగర్ కర్నూల్ బ్యూరో రిపోర్టర్ విజయకాంత్



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగి బిజినపల్లికి చెందిన బింగి వెంకటేష్ (35)సం.లు మంగళ వారం రాత్రి గుండెపోటు రావడంతో ఆకస్మికంగా హఠాన్మరణం చెందాడు.అతని అకాల మృతికి మెడికల్ కళాశాల వైద్యులు,సహా ఉద్యోగులు, ఇతర వైద్య సిబ్బంది,మరియు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి వైద్యులు,సహా ఉద్యోగులు ఇతర సిబ్బంది నివాళులు అర్పించారు.ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## కంటి శిబిరంలో 78 మందికి పరీక్షలు,34 మందికి కంటి ఆపరేషన్లు



ప్రతిఘటన,నాగర్ కర్నూల్ మీరు రిపోర్టర్ విజయకాంత్

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా బుధవారంనాడు పాత కలెక్టరేట్ భవనం 102 గది లో నిర్వహించిన కంటి చికిత్స శిబిరం విజయవంతమైనట్లు నాగర్ కర్నూల్ ఆప్తాలమిక్ అధికారి కొర్ర బాలాజీ తెలిపారు.ఈ శిబిరంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 78 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, అందులో అర్హులైన క్యాటరాక్ట్ పొరగల 34 మందిని గుర్తించి ప్రత్యేక అంబులెన్స్ లో లయన్ రాంరెడ్డి కంటి ఆసుపత్రికి పంపినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది వై. శ్రీనివాసులు, సుకుమార్ రెడ్డి,నరసింహ,చెన్నకేశవులు, ప్రకాష్,సురేష్,ఎన్.వెంకటేశ్వర చారి,సురేష్ చారి,కళ్యాణ్, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్ట్ పేరుతో రూ.127 కోట్ల మోసం 104మంది అరెస్ట్.. భారీగా నగదు సీజ్?

ప్రతిఘటన, హైదరాబాద్



సైబర్ క్రిమినల్స్? కు చెక్? పెట్టే దిశలో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు భారీ విజయం సాధించారు. దేశంలోని 16 రాష్ట్రాల్లో ఆక్టోపస్? పేర ఆపరేషన్? జరిపి 104మందిని అరెస్ట్? చేశారు.వీరిలో మ్యూల్ అకౌంట్ హోల్డర్లు, బ్యాంక్? ఖాతాల సరఫరాదారులతోపాటు కొందరు బ్యాంక్? అధికారులు కూడా ఉండటం గమనార్హం. సైబర్ క్రైం డీసీపీ అరవింద్ బాబు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఇటీవలిగా ఇన్వెస్ట్ మెంట్?, ట్రేడింగ్? ఫ్రాడ్? లతోపాటు డిజిటల్ అరెస్ట్? వంటి నేరాలు వరుసగా జరుగుతున్న విషయం తెలిసిందే. తక్కువ సమయంలోనే ఎక్కువ లాభాలంటూ ఆశ పెట్టి కొందరినీ...మీపై తీవ్రమైన నేరారోపణల మీద కేసులు నమోదయ్యాయి...డిజిటల్ అరెస్ట్ చేస్తున్నామంటూ మరికొందరిని భయపెట్టి సైబర్? క్రిమినల్స్? లక్షల రూపాయలు లూటీ చేశారు. ఈ క్రమంలో హైదరాబాద్ సైబర్ క్రైం పోలీసులు 32 బృందాలుగా విడిపోయి ఆక్టోపస్? పేర స్పెషల్ ఆపరేషన్? ప్రారంభించారు.


**మొత్తం 104మందిని అదుపులోకి**

మొదట బాధితుల నుంచి కొల్లగొట్టిన డబ్బును మళ్లించటానికి ఉపయోగించిన 151 బ్యాంక్? ఖాతాలను గుర్తించారు. ఏయే రాష్ట్రాల్లో ఆ అకౌంట్లు ఉన్నాయో నిర్ధారించుకున్నారు. అనంతరం ఏకకాలంలో మహారాష్ట్ర, ఢిల్లీ, రాజస్థాన్, వెస్ట్ బెంగాల్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్?, గుజరాత్, హర్యానా, పంజాబ్, ఆంధ్రప్రదేశ్, అస్సాం, మధ్యప్రదేశ్, బీహార్, ఉత్తరాఖండ్, ఒడిశా రాష్ట్రాల్లో ఏకకాలంలో దాడులు జరిపారు. పదిరోజులపాటు సాగించిన ఈ దాడుల్లో మొత్తం 104మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో కమీషన్లు తీసుకుంటూ తమ అకౌంట్లలో జనం నుంచి కొల్లగొట్టిన డబ్బును జమ చేయటానికి అప్పగించిన 86మంది మ్యూల్ అకౌంట్? హోల్డర్లు ఉన్నారు. ఇక, సైబర్? క్రిమినల్స్? కు అకౌంట్లను సప్లయ్? చేస్తున్న వారు అగ్రిగేటర్లు 17మందిని పట్టుకున్నారు.

**మొత్తం 127 కోట్లు మోసం**

సైబర్ కేటుగాళ్లతో కుమ్మక్కై నకిలీ ఖాతాలు తెరవటానికి సహకరించిన బంధన్? బ్యాంక్? రిలేషన్? షిప్? మేనేజర్? ను కూడా అరెస్ట్? చేశారు. విచారణలో అరెస్టయిన ఈ నిందితులకు దేశవ్యాప్తంగా 1,055 సైబర్? నేరాల్లో సంబంధం ఉన్నట్టుగా వెల్లడైంది. ఈ మోసాల్లో మొత్తం 127 కోట్ల రూపాయలను బాధితులు పోగొట్టుకున్నట్టుగా నిర్ధారణ అయ్యింది. ఇక, అరెస్ట్ చేసిన నిందితుల నుంచి 204 మొబైల్ ఫోన్లు, 141 సిమ్? కార్డులు, 152 బ్యాంక్? పాస్? బుక్కులు, 234 డెబిట్/క్రెడిట్? కార్డులు, 26 ల్యాప్? టాప్ లు, కార్పోరేట్ సంస్థల పేర తయారు చేసిన 56 రబ్బర్ స్టాంపులు, 36లక్షల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆపరేషన్? ను స్పెషల్ బ్రాంచ్? జాయింట్ సీపీ ఎస్.ఎం.విజయ్? కుమార్?, సైబర్? క్రైం డీసీపీ అరవింద్ బాబు పర్యవేక్షించారు. ఇక, సైబర్ క్రైం పోలీస్ స్టేషన్?, డిటెక్టివ్? ఇన్స్? పెక్టర్లు, ఆర్మ్? డ్? రిజర్వ్? డ్? సిబ్బంది ఆపరేషన్ లో పాల్గొన్నారు. వీరందరిని కమిషనర్? వీ.సీ.సజ్జనార్ అభినందించారు.

## వధూవరులను ఆశీర్వదించిన అందెల శ్రీరాములు



ప్రతిఘటన, మహేశ్వరం రిపోర్టర్ ముత్తయ్య

బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోడ హరికృష్ణ వివాహానికి విచ్చేసిన మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హరికృష్ణ హరిణి నూతన దంపతులను ఆశీర్వదించారు. వారిని సన్మానించి శివాజీ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాంత కుమార్, నాగార్జున, రాజేందర్, అంబోజీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టుల గుర్తింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం

### జర్నలిస్టులను అవమానించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు

ప్రతిఘటన, మహేశ్వరం రిపోర్టర్ ముత్తయ్య



రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల గుర్తింపు విషయంలో నిర్లక్ష్యం చేస్తుందని మహేశ్వరం నియోజకవర్గం టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ అధ్యక్షుడు తడక నర్సింహా అన్నారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల గుర్తింపు విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ జర్నలిస్ట్ సమాజాన్ని అవమానించే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల గుర్తింపు విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ జర్నలిస్ట్ సమాజాన్ని అవమానించే విధంగా నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 44 వేలకు పైగా అక్రిడిషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ కేవలం ఎంపానల్మెంట్ కలిగిన కొన్ని పత్రికలకు, ఛానల్లకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆయా పత్రికల సర్కులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన అనేక పత్రికలకు ఇంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ విషయంలో వివక్ష చూపుతూ చిన్న, మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న పత్రికలకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## హరికృష్ణ హరిణి నూతన దంపతులను ఆశీర్వదించిన జల్పల్లి డివిజన్ నాయకులు



ప్రతిఘటన, మహేశ్వరం రిపోర్టర్ ముత్తయ్య

బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బోడ హరికృష్ణ వివాహానికి విచ్చేసిన హరికృష్ణ హరిణి నూతన దంపతులను ఆశీర్వదించిన జల్పల్లి డివిజన్ నాయకులు కపిల్ గౌడ్, యంజాల జనార్ధన్, శ్రీధర్ గౌడ్, మనోజ్, నాగేష్ ముదిరాజ్, తదితరులు

## కాంగ్రెస్ సీనియర్ నేతను పరామర్శించిన కేఎల్ఆర్



ప్రతిఘటన, మహేశ్వరం ముత్తయ్య

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ అబ్దుల్లా బిన్ అవాద్ తండ్రి అవాద్ బిన్ అబ్దుల్లా అనారోగ్యంతో మంగళవారం మరణించారు. విషయం ఆలస్యంగా తెలియడంతో బుధవారం పహాడీషరీఫ్ లోని వారి నివాసానికి వెళ్లి అబ్దుల్లాను కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. కుటుంబ సభ్యులు, బంధువులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రజా ప్రతినిధిగా, సమాజ సేవలో నిరంతరం ఉండే అబ్దుల్లాకు తండ్రి లేని లోటు తీర్చలేనిదన్నారు. ఈ సందర్భంగా అవాద్ బిన్ ఆత్మకు శాంతి చేకూరాలని దేవుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పందెం కొండల్ యాదవ్, ముస్లిం మత పెద్దలు, కుటుంబ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సత్తా చాటని మంత్రులు, ఎమ్మెల్యేలు



**హైదరాబాద్ :** మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ చెప్పుకోదగ్గ ఫలితాలనే సాధించింది. కొన్ని చోట్ల జరిగిన పరిణమాలు మాత్రం హస్తం పార్టీ నాయకత్వాన్ని అసంతృప్తికి గురి చేశాయట. ఓవరాల్గా పురపోరులో ఏం జరిగిందనే దానిపై ఇంటర్నల్ రిపోర్ట్ తెప్పించుకున్నారట పార్టీ పెద్దలు. కొందరు ఎమ్మెల్యేలు అధికారంలో ఉండి కూడా నియోజక వర్గంపై పట్టు సాధించలేకపోతున్నట్లు స్పష్టమైందట.ఇలా పట్టు సాధించలేకపోయిన వారిలో మంత్రులు, సీనియర్ ఎమ్మెల్యేలు, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఉన్నట్లు క్లారిటీ వచ్చిందంటున్నారు. రాష్ట్ర మంత్రిగా ఉన్న చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ తన నియోజకవర్గం పరిధిలోని క్యాతనపల్లి మున్సిపాలిటీలో మెజారిటీ సాధించలేకపోయారు. క్యాతనపల్లి మున్సిపాలిటీలో 22 వార్డులకు గాను కాంగ్రెస్ పార్టీ కేవలం 7 స్థానాలను మాత్రమే గెలవగలిగింది.మరో మంత్రి వాకిటి శ్రీహరి..సీఎం రేవంత్ రెడ్డి సొంత ఇలాకాలో ఉన్న ఆయన నియోజకవర్గంలోని అమరచింత మున్సిపాలిటీలో మెజారిటీ సాధించలేకపోయారు. 10 వార్డులకు అధికార కాంగ్రెస్ కేవలం 3 స్థానాలకే పరిమితమైంది. అలాగే సిట్టింగ్ ఎమ్మెల్యేలున్న చోట్ల కూడా ప్రతికూల ఫలితాలే వచ్చాయి. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రాతినిధ్యం వహిస్తున్న వేములవాడలో కూడా మెజారిటీ సీట్లు దక్కించుకోలేకపోయింది కాంగ్రెస్ పార్టీ.నారాయణపేట్లో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి ఉన్నా..మున్సిపాలిటీని బీజేపీ కైవసం చేసుకుంది. నారాయణపేట్ సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్కు ఆనుకొని ఉంటుంది. ఇక కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కూడా మున్సిపోల్స్లో సత్తా చాటలేకపోయారన్న చర్చ ఉంది.కల్వకుర్తిలోని ఆమన్గల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పూర్ ఫర్ఫామెన్స్ను కనబరిచింది. ఇక్కడ కాంగ్రెస్ ఒకే ఒక్క స్థానానికి పరిమితమైంది. దేవరకద్ర నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న జి.మధుసూదన్రెడ్డి..మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ సాధించలేకపోయారు.

పార్టీ ఫిరాయించి..కాంగ్రెస్లోకి వచ్చిన గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పరిస్థితి కూడా ఇంచుమించు ఇదే అంటున్నారు. ఇక్కడ కూడా కాంగ్రెస్ మ్యాజిక్ ఫిగర్ సీట్లు సాధించలేదు. ఒక్క పాలమూరు జిల్లాలోనే మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు పర్ణికా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పురపోరులో వెనకబడిపోయినట్లు రిపోర్టు స్పష్టం చేసిందట.ఖానాపూర్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఉన్నా..అక్కడ బీఆర్ఎస్, బీజేపీల కంటే కాంగ్రెస్కు తక్కువ సీట్లు వచ్చాయి. మహబూబాబాద్లో కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే మురళీ నాయక్ ఉన్నా..నియోజకవర్గంలో ఉన్న రెండు మున్సిపాలిటీలలో స్పష్టమైన మెజారిటీ దక్కించుకోలేకపోయారు. పాలకుర్తిలో కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉన్నా.. తొర్రూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్కే ఎక్కువ స్థానాలు దక్కాయి.ఎంపీ కడియం కావ్య ఎక్స్ అఫిషియోగా ఓటు వేసి..లాటరీ ద్వారా మున్సిపాలిటీని కైవసం చేసుకోవాల్సి వచ్చింది. వర్ధన్నపేట్లో కూడా కాంగ్రెస్ సిట్టింగ్ ఎమ్మెల్యే ఉన్నా..మెజారిటీ సీట్లు దక్కలేదు. సీనియర్ ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో కూడా 24 వార్డులకు అధికార కాంగ్రెస్ 8 స్థానాలకు మాత్రమే పరిమితమైంది.కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు, మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న చోటే ఫలితాలు ఆశించిన ఫలితాలు రాలేదని కాంగ్రెస్ నాయకత్వం అసంతృప్తిగా ఉందట. పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా..ఇంకా నియోజకవర్గంపై పట్టు సాధించలేదా అంటూ సదరు నేతల తీరుపై కాస్త అసహనం వ్యక్తం చేస్తున్నారు హస్తం పార్టీ పెద్దలు. ఇకనైనా నియోజకవర్గంపై ఫోకస్ పెట్టి పనిచేసి గ్రిప్ సాధించాలని తలంటినట్లు పార్టీలో చర్చ జరుగుతోంది.

# కవిత పార్టీ ఎవరికి ప్లస్.. ఎవరికి మైనస్



**హైదరాబాద్ :** తెలంగాణలో కవిత తన సొంత పార్టీని ప్రకటించేందుకు సిద్ధమవుతున్నారు. పార్టీ పేరు కూడా ఖరారయినట్లు తెలిసింది. తెలంగాణ ప్రజా జాగృతి అనే పేరుతో పార్టీని ఎన్నికల సంఘం వద్ద రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారని తెలిసింది. తాను తొలి నుంచి తెలంగాణ జాగృతి సంస్థ పేరిట ప్రజల్లోకి వెళ్లడంతో అదే పేరును కలిసి వచ్చేలా ఈ పేరును ఖరారు చేసినట్లు చెబుతున్నారు. తెలంగాణ జాగృతి పేరు ఇప్పటికే ప్రజల్లో బాగా నాని ఉండటంతో ఆ పేరు కలసి వచ్చేలా ఈ పేరును ఎంపిక చేసినట్లు తెలిసింది. వచ్చే నెలలో పార్టీ ప్రకటన ఉంటుందని తెలంగాణ జాగృతి సంస్థ ప్రతినిధులు కొందరు తెలిపారు. మార్చి నెలలోనే పార్టీ పేరు, జెండాను కవిత ప్రజల ముందు ఆవిష్కరిస్తారని తెలిపారుజూన్ నెలలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి ఆ తర్వాత జనంలోకి వెళ్లాలన్నది కవిత నిర్ణయంగా తెలుస్తోంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల పనితీరును ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలని, రెండు ప్రభుత్వాల్లో జరిగిన, జరుగుతున్న అవినీతి అక్రమాలను కూడా కవిత బయటపెడతారని అంటున్నారు. ఇప్పటికే కవిత వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేసే స్థానాలను కూడా ప్రకటించారు. సిద్ధిపేట, బోధన్ ల నుంచి పోటీ చేస్తానని కవిత చెప్పడంతో ఆమె లక్ష్యం హరీశ్ రావు అన్నది స్పష్టంగా తెలుస్తోంది. కవిత తొలి నుంచి హరీశ్ రావు, సంతోష్ రావులపైనే విమర్శలు చేస్తూ వస్తున్నారు. ఇప్పుడు సిద్ధిపేటలో పోటీ చేసి హరీశ్ రావును దెబ్బకొట్టాలన్న ఆలోచనతో ఉన్నారు.బోధన్ తన అత్తగారి జిల్లాకు చెందిన ప్రాంతం కావడంతో అక్కడ తనకు పట్టు ఉంటుందని భావించి పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిసింది. అయితే కవిత కారణంగా ఏ పార్టీకి నష్టం జరుగుతుందన్న దానిపై ఇప్పటికే రాజకీయ పార్టీలు ఒక అంచనాకు వచ్చాయి. కవిత ఆరోపణలు కాంగ్రెస్, బీఆర్ఎస్ లపై చేసినా ఆ ప్రభావం కారు పార్టీపైనే ఎక్కువగా పడే అవకాశముందని అంటున్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో పెద్దగా కవిత వల్ల డ్యామేజీ అయితే జరగలేదని పైకి కొంత బింకంగా కనిపిస్తున్నా ఎంతో కొంత నష్టం తమకే జరుగుతుందని బీఆర్ఎస్ నేతలు లోలోపల భయపడుతున్నారు. కవిత నుంచి ఎదురయ్యే నష్టాన్ని కంట్రోల్ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి బీఆర్ఎస్ నాయకత్వం కూడా ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నట్లు సమాచారం. మొత్తం మీద కవిత ఎఫెక్ట్ ఏ మేరకు ఎంత పడుతుందన్నది తెలియక గులాబీ పార్టీ నేతల్లో గుబులు మాత్రం స్పష్టంగా కనిపిస్తుంది.

ప్రతిఘటన
గురువారం 26 ఫిబ్రవరి 2026

## బిజినెస్

### ఏసీ ప్రియులకు బ్యాడ్ న్యూస్
### 15% వరకు పెరగనున్న ధరలు!



ఈ ఏడాది వేసవి కాలం రాకముందే ఎండలు మండిపోతున్నాయి. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం గతంతో పోలిస్తే.. భారీగా ఎండల తీవ్రత ఉండనుంది. ఈ క్రమంలో ఎండ వేడి నుంచి రక్షించుకునేందుకు సామాన్య మధ్యతరగతి కుటుంబాలు ఏసీ (ఎం)లు కొనుక్కోవాలనే ప్రణాళికల్లో ఉన్నారు. అలాంటి వారికి తాజా పరిణామాలు షాక్ ఇస్తున్నాయి. ఏసీల తయారీలో ఉపయోగించే ముడి సరుకుల ధరలు భారీగా పెరగడం, రూపాయి విలువ పడిపోవడంతో ఏసీల ధరలను 5 నుంచి 15 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ఎండీ ముకుందన్ మేనన్ చెప్పుకొచ్చారు. ముఖ్యంగా ఏసీల తయారీలో అత్యంత కీలకమైన రాగి ధర అంతర్జాతీయ మార్కెట్లో టన్నుకు 13 వేల డాలర్లకు చేరడం ఉత్పత్తి వ్యయంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. దీనికి తోడు కొత్త ఎనర్జీ సేవింగ్ నిబంధనల వల్ల ఏసీల తయారీలో అదనపు మెటీరియల్ వాడాల్సి వస్తోందని, దీంతో ఒక యూనిట్ ధర గణనీయంగా పెరుగుతుందని వోల్టాస్ ఎండీ ముకుందన్ మేనన్ స్పష్టం చేశారు. ధరలు పెరిగినప్పటికీ, ఈ ఏడాది ఏసీల అమ్మకాలు మాత్రం 15 నుంచి 20 శాతం మేర పెరుగుతాయని కంపెనీ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా మొదటిసారి ఏసీ కొనేవారి సంఖ్య పెరగడం, తీవ్రమైన ఎండల ప్రభావం వల్ల డిమాండ్ అధికంగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో 18 శాతం వాటాతో అగ్రస్థానంలో ఉన్న వోల్టాస్, పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకునేలా తన ఉత్పత్తి సామర్థ్యాన్ని కూడా పెంచుకుంటోంది. రాబోయే రెండేళ్లలో విడిభాగాల దిగుమతులను తగ్గించి, భారత్‌లోనే 90 శాతం మేర తయారీ చేపట్టాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది.

### అన్‌లిస్టెడ్ కంపెనీల జాబితాలో
### రిలయన్స్ రిటైల్ అగ్రస్థానం




దేశీయ స్టాక్ మార్కెట్లో లిస్ట్ కాకుండా ఉన్న కంపెనీల్లో రిలయన్స్ రిటైల్ సంస్థ భారీ ఆదాయంతో అగ్రస్థానం సొంతం చేసుకుంది. మంగళవారం జేఎమ్ ఫైనాన్షియల్, హురున్ ఇండియా విడుదల చేసిన అన్‌లిస్టెడ్ జెమ్స్–2026 జాబితాలో రిలయన్స్ రిటైల్ రూ. 2.7 లక్షల కోట్ల భారీ ఆదాయంతో దేశంలోనే అతిపెద్ద అన్‌లిస్టెడ్ కంపెనీగా అగ్రస్థానంలో నిలిచింది. దీని తర్వాత రూ. 83,105 కోట్ల ఆదాయంతో ఈ–కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ రెండో స్థానం దక్కించుకుంది. ఈ జాబితాలో దేశంలోని 100 పెద్ద అన్‌లిస్టెడ్ కంపెనీలు ఉన్నాయి, ఇవి ఒక్కొక్కటి కనీసం రూ. 1,000 కోట్ల ఆదాయాన్ని ఆర్జిస్తున్నాయి. జేఎమ్ ఫైనాన్షియల్, హురున్ ఇండియా నివేదిక ప్రకారం, రూ. 66,000 కోట్లతో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ మూడో స్థానంలో ఉంది. ఈ వంద కంపెనీలు సంయుక్తంగా 2025లో రూ. 8.9 లక్షల కోట్ల ఆదాయాన్ని ఆర్జించాయి. ఈ కంపెనీలన్నిటి విలువ రూ. 28.5 లక్షల కోట్లు. ఇవి దాదాపు 12 లక్షల మందికి ఉపాధిని కల్పిస్తున్నాయి. దేశంలో అన్‌లిస్టెడ్ కంపెనీలు అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, దేశ ఆర్థికవ్యవస్థలో బలమైన విభాగంగా మారాయని ఈ గణాంకాలు సూచిస్తున్నాయని, వీటిలో చాలావరకు భవిష్యత్తులో ఐపీఓలుగా వస్తాయని నివేదిక తెలిపింది. ఈ జాబితాలో కొన్ని కంపెనీలు చాలా వేగంగా అభివృద్ధి చెందాయి. టాటా ఎలక్ట్రానిక్స్ 3,173 శాతంతో రికార్డు స్థాయి వృద్ధి రేటును నమోదు చేయగా, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ 904 శాతం, జేఎస్‌డబ్ల్యూ వన్ ప్లాట్‌ఫామ్‌లు 522 శాతం వృద్ధి చూశాయి. ఈ వృద్ధి ఎలక్ట్రానిక్స్ తయారీ, ఎలక్ట్రిక్ వాహనాలు, డిజిటల్ బీ2బీ ప్లాట్‌ఫామ్ వంటి రంగాలలో పెరుగుతున్న డిమాండ్‌ను చూపిస్తుందని నివేదిక పేర్కొంది.

## మహీంద్రా యూనివర్సిటీ 50కు పైగా విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థల ఐరో, ఈథర్ 2026 ఉత్సవం

మహీంద్రా యూనివర్సిటీ తన వార్షిక క్రీడా, టెక్నో–సాంస్కృతిక ఉత్సవాలైన ఐరో, ఈథర్ తాజా సంచికలను విజయవంతంగా నిర్వహించింది. దేశవ్యాప్తంగా 50కు పైగా కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొన్న ఈ వారాంత వేడుకలు క్రీడాకారులు, కళాకారులు, సృజనశీలులను ఒకే వేదికపైకి తీసుకువచ్చాయి. సమగ్ర విద్యా విధానం నాయకత్వాభివృద్ధిపై విశ్వవిద్యాలయం కట్టుబాటును ఈ వేడుకలు మరింత బలపరిచాయి. ఐరో 2026 సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రాంగణం ఉత్సాహభరిత క్రీడా వేదికగా మారింది. 20కు పైగా క్రీడా విభాగాల్లో పోటీలు నిర్వహించబడ్డాయి. ఖో–ఖో, పవర్‌లిఫ్టింగ్, పూల్ మరియు స్నూకర్, ఈత (ఫ్రీ స్టైల్, బ్యాక్ స్ట్రోక్, బ్రెస్ట్ స్ట్రోక్), టేబుల్ టెన్నిస్, టెన్నిస్, త్రోబాల్, వాలీబాల్, యోగా వంటి విభాగాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ క్రీడా ఉత్సవంలో బిట్స్ పిలాని, ఐ ఐ టి మద్రాస్, ఐ ఐ టి హైదరాబాద్, వోక్సెన్ యూనివర్సిటీ, నల్సార్ లా యూనివర్సిటీ, అనురాగ్ యూనివర్సిటీ, సింబయోసిస్ హైదరాబాద్, ఓ.పి. జిందాల్ యూనివర్సిటీ తదితర విద్యాసంస్థల విద్యార్థులు పాల్గొన్నారు. మహీంద్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ యాజులు మేదురి మాట్లాడుతూ, "మహీంద్రా యూనివర్సిటీ ఆత్మ అకాడెమిక్ కఠినతను సృజనాత్మకత, నాయకత్వం, బాధ్యతతో సమన్వయం చేయడంలో ఉంది. ఐరో ఈథర్ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలు. ఇవి యువతలో బాధ్యతాభావాన్ని పెంపొందించి, భారీ స్థాయి ఈవెంట్లను నిర్వహించే సామర్థ్యాన్ని, నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయి. టోర్నమెంట్ల నిర్వహణ, సాంస్కృతిక అనుభవాల రూపకల్పన, దేశవ్యాప్తంగా సహ విద్యార్థులతో పరస్పర చర్యల ద్వారా వారు నాయకత్వం, నిర్ణయాత్మకత, జట్టు భావనను ఆచరణలో నేర్చుకుంటారు. ఈ అనుభవాలు వారికి వృత్తి, సామాజిక రంగాల్లో విశ్వాసంతో ముందుకు సాగేందుకు దోహదపడతాయని యాజులు మేదురి అన్నారు. క్రీడా ఉత్సాహానికి తోడుగా ఈథర్ 2026 సాంస్కృతిక వేదికగా ఆకట్టుకుంది. విద్యార్థులు మరియు విశ్వవిద్యాలయ నాయకత్వం సంయుక్తంగా రూపకల్పన చేసిన ఈ వేడుకలో




సాహిత్య పోటీలు, వాదోపవాదాలు, క్విజ్‌లు, సినిమా మరాథాన్‌లు, ఇంటరాక్టివ్ అడ్వెంచర్ కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. సంగీతం, నృత్యం, దృశ్యకళలు, సినిమా, గేమింగ్ వంటి విభిన్న వ్యక్తీకరణ రూపాలు ఈ ఏడాది ప్రత్యేకతగా నిలిచాయి. న్యూస్‌పేపర్ అప్–సైక్లింగ్, లోగో లోకో, నియాన్ రైడ్, గ్రాఫిటీ ల్యాబ్స్, ఫ్రేమ్ ఫిల్మ్ ఫెస్టివల్ ఫైనల్స్, ఫ్రేమ్ అండ్ ఫేమ్, ట్రెజర్ హంట్, కామిక్ స్కిట్స్, స్టాండ్–అప్ కామెడీ వంటి పోటీలు నిర్వహించబడ్డాయి. ఉస్మానియా యూనివర్సిటీ, లయోలా అకాడమీ,నిఫ్ట్ హైదరాబాద్, బిట్స్ గోవ, సీబీఐటీ తదితర విద్యాసంస్థల విద్యార్థులు ఈథర్ 2026లో పాల్గొన్నారు. "వన్స్ అపాన్ ఎ టైమ్", "స్మాష్ ది స్టిగ్మా" వంటి కార్యక్రమాలు సంభాషణ సృజనాత్మకతకు వేదికగా నిలిచాయి. బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్ అండ్ వాయిసెస్, బ్యాటిల్ ఆఫ్ బీట్స్ (సోలో, డ్యూయెట్, గ్రూప్ విభాగాల్లో), క్రౌన్ అండ్ కల్చర్ వంటి పోటీలు ఉత్సాహభరిత స్పందనను సాధించాయి.

## టాటా సన్స్ ఛైర్మన్‌గా చంద్రశేఖరన్
## మూడవ టర్మ్‌పై నిర్ణయాన్ని వాయిదా వేసిన బోర్డు

టాటా సన్స్ ఛైర్మన్‌గా నటరాజన్ చంద్రశేఖరన్‌ను మూడవసారి ఛైర్మన్‌గా కొనసాగించే నిర్ణయాన్ని టాటా సన్స్ బోర్డు మంగళవారం వాయిదా వేసింది. ఈ నిర్ణయంతో టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీలో నెలకొన్న విభేదాలను సూచిస్తుందని పరిశ్రమ వర్గాలు తెలిపాయి. 2017లో టాటా సన్స్ ఛైర్మన్‌గా చంద్రశేఖరన్ బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం రెండో టర్మ్ పదవీకాలం 2027, ఫిబ్రవరిలో ముగియనుంది. ఆయన పదవీకాలాన్ని పొడిగించడంపై బోర్డు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని జాతీయ మీడియా తెలిపింది. అయితే, మంగళవారం జరిగిన బోర్డు సమావేశంలో ఈ అంశం గురించి చంద్రశేఖరన్ స్వయంగా వాయిదా వేయాలని కోరినట్టు తెలుస్తోంది. బోర్డు సమావేశంలో సభ్యులు ఆయన కొనసాగాలని మద్దతివ్వగా, టాటా ట్రస్ట్స్ ఛైర్మన్‌గా ఉన్న నోయల్ టాటా అభ్యంతరాలు తెలిపారు. కొత్త వ్యాపారాల విషయంలో చర్చించాల్సిన విషయాలు ఉన్నాయని, దీనికితోడు చంద్రశేఖరన్ పునర్నియామకంపై ఆయన సందేహాలు వ్యక్తం చేసినట్టు జాతీయ మీడియా నివేదికలు వెల్లడించాయి. ముఖ్యంగా టాటా సన్స్ లిస్టింగ్‌కి వెళ్లకపోవడం, రిస్క్ ఉన్న పెట్టుబడులకు సంస్థ దూరంగా ఉండటం, అప్పులు, ఎయిర్‌ఇండియా అప్పులను తగ్గించడం వంటి అంశాలను నోయల్ టాటా లేవనెత్తినట్టు సమాచారం. దీంతో కొందరు సభ్యులు ఓటింగ్ ప్రతిపాదన చేయగా, చంద్రశేఖరన్ ప్రస్తుతానికి ఈ అంశాన్ని వాయిదా వేయాలని కోరారు.



## భారీ విజయం కావాలి






టి20 ప్రపంచకప్‌లో ఒక్క మ్యాచ్‌లో పరాజయం భారత్ పరిస్థితిని ఒక్కసారిగా మార్చేసింది. ఇటీవలి ఫామ్‌ను బట్టి చూస్తే దర్జాగా సెమీఫైనల్ చేరాల్సిన టీమ్ ఇప్పుడు ఒత్తిడిని అధిగమించి తప్పనిసరిగా వరుస రెండు మ్యాచ్‌లు గెలవడంతో పాటు రన్‌రేట్‌పై కూడా ఆధారపడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో జింబాబ్వేతో పోరుకు టీమిండియా సిద్ధమైంది. ఒకవైపు మన బ్యాటింగ్‌లో తడబాటు కనిపిస్తుండగా, మరోవైపు లీగ్ దశలో ఆస్ట్రేలియా, శ్రీలంకలను ఓడించిన జింబాబ్వేను ఏమాత్రం తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. ఈ మ్యాచ్‌లో భారీ తేడాతో విజయం సాధిస్తేనే వెస్టిండీస్‌తో జరిగే తర్వాతి పోరులో వ్యూహాల గురించి చర్చించేందుకు భారత్‌కు ఇంకా అవకాశం మిగిలి ఉంటుంది!

చెన్నై: వరల్డ్ కప్ 'సూపర్ ఎయిట్స్'లో భాగంగా తమ రెండో మ్యాచ్‌లో బరిలోకి దిగేందుకు టీమిండియా సన్నద్ధమైంది. నేడు జరిగే 'గ్రూప్––1' పోరులో జింబాబ్వేతో భారత్ తలపడుతుంది. ఇరు జట్లూ తమ తొలి మ్యాచ్‌ల్లో చిత్తుగా ఓడి రన్‌రేట్‌లో బాగా వెనుకబడిపోయాయి. ఓడిన జట్టు సెమీస్ ఆశలు ఇక్కడే ముగిసిపోతాయి. బలాబలాలపరంగా జింబాబ్వేకంటే భారత్ చాలా పెద్ద స్థాయిలో ఉంది. అయితే దక్షిణాఫ్రికా చేతిలో ఓటమితో టీమిండియా అజేయమేమీ కాదని తేలగా... పోరాడితే పోయేదేం లేదన్నట్లుగా ఆడే జింబాబ్వే మరో సంచలన ప్రదర్శనపై గురి పెట్టింది.

**సామ్సన్‌కు చాన్స్!**

గత మ్యాచ్ ఆడిన తుది జట్టు నుంచి కనీసం రెండు మార్పులతో భారత్ బరిలోకి దిగే అవకాశం కనిపిస్తోంది. టోర్నీలో ఆడిన ఒకే ఒక మ్యాచ్‌లో విఫలమైన సంజు సామ్సన్‌ను ఇప్పుడు టీమ్ వ్యూహంలో భాగంగా మళ్లీ ఆడించాలని మేనేజ్‌మెంట్ భావిస్తోంది. భారత్ టాప్––3 ఎడంచేతి వాటం బ్యాటర్లే కావడం, ప్రత్యర్థి జట్లు ఆరంభంలోనే ఆఫ్ స్పిన్నర్‌తో బౌలింగ్ చేయించి కట్టడి చేస్తుండటం జట్టును ఇబ్బంది పెట్టింది. మూడు డకౌట్‌ల తర్వాత గత మ్యాచ్‌లో అభిషేక్ శర్మ కొన్ని పరుగులు చేసినా అతని బ్యాటింగ్‌లో తడబాటు కనిపించింది. మరోవైపు ఇషాన్ కిషన్ కూడా ఆఫ్‌స్పిన్నర్‌కే అవుటయ్యాడు. దాంతో కుడిచేతి వాటం సామ్సన్‌ను టాపార్డర్‌లో ఆడించేందుకు టీమిండియా సిద్ధమైనట్లు తెలుస్తోంది. అయితే సామ్సన్‌ను ఆడించేందుకు తిలక్ వర్మ లేదా రింకూ సింగ్‌లలో ఎవరిని తప్పిస్తారనేది చూడాలి. దక్షిణాఫ్రికాతో అక్షర్ పటేల్‌ను కాకుండా వాషింగ్టన్ సుందర్‌ను ఆడించి తీవ్ర విమర్శలపాలైన మేనేజ్‌మెంట్ ఇప్పుడు మళ్లీ అక్షర్‌ను టీమ్‌లోకి తీసుకోవచ్చు. జింబాబ్వే బ్యాటర్లలో ఎక్కువ మంది కుడిచేతి వాటంవారే కావడం అక్షర్ రాకకు మార్గం సుగమం చేసింది. మళ్లీ ఫామ్‌లోకి వచ్చేందుకు అభిషేక్‌కు ఇది సరైన సమయం కాగా... సూర్యకుమార్, శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా ఎంత దూకుడుగా ఆడతారన్నది చూడాలి. బౌలింగ్ విషయంలో భారత్‌కు ఎలాంటి ఆందోళన లేదు. బుమ్రా, అర్‌ఈ?షదీప్‌లతో పాండ్యా పేస్ భారం మోస్తుండగా... ప్రధానాస్త్రం వరుణ్ జింబాబ్వేను బాగా ఇబ్బంది పెట్టగలడు. సొంతగడ్డపై ఇప్పుడు వరుణ్ వరల్డ్ నంబర్‌వన్ బౌలర్‌గా బరిలోకి దిగనున్నాడు.

**రజాపై భారం...**

జింబాబ్వే జట్టుపై ఈ మ్యాచ్‌కు సంబంధించి ఎలాంటి ఒత్తిడీ లేదు. లీగ్ దశలో ఆస్ట్రేలియాను, సొంతగడ్డపై శ్రీలంకను ఓడించిన సంతృప్తితో ఆ జట్టు స్వదేశానికి వెళ్లవచ్చు. అందువల్ల కూడా ఇప్పుడు జింబాబ్వే మరింత ప్రమాదకరం. పోరాడితే భారత్‌పై కూడా పైచేయి సాధించవచ్చనే ధైర్యం ఆ జట్టులో కనిపిస్తోంది. ప్రధాన పేసర్లయిన ఎన్‌గరవా, ముజరబాని పవర్‌ప్లేలో వికెట్లు తీసి శుభారంభం అందించగలరు. లెగ్ స్పిన్నర్ క్రీమర్ కూడా బ్యాటర్లను ఇబ్బంది పెట్టగల సమర్థుడు. టోర్నీలో జట్టు తరఫున టాప్ స్కోరర్‌గా ఉన్న బెన్నెట్‌తో పాటు ర్యాన్ బర్ల్ కీలకం కానున్నారు. జట్టులో ఇద్దరు ఆల్‌రౌండర్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. బ్రాడ్ ఇవాన్స్ తన మీడియం పేస్‌తో టోర్నీలో ప్రభావం చూపించగా, ప్రధాన గెలుపు భారం కెపట?టన్ సికందర్ రజాపైనే ఉంది. బ్యాటింగ్‌లో ముందుండి నడిపిస్తున్న రజా, తన ఆఫ్‌స్పిన్‌తో నిలకడగా రాణించాడు. విండీస్‌తో గత పోరులో భారీ తేడాతో ఓడినా... జింబాబ్వే పట్టుదలగా ఆడితే ప్రత్యర్థిని ఇబ్బంది పెట్టగలదు.

**పిచ్, వాతావరణం**

చిదంబరం స్టేడియంలోని పిచ్‌లు ఈ టోర్నీ మొత్తంలో బ్యాటింగ్‌కు బాగా అనుకూలించాయి. బౌలర్లకు ఏమాత్రం సహకరించలేదు. కాబట్టి భారీ స్కోరుకు అవకాశం ఉంది. మ్యాచ్ రోజు వర్షసూచన లేదు.

1 టి20 వరల్డ్ కప్‌లో భారత్, జింబాబ్వే మధ్య ఒకే ఒక మ్యాచ్ జరిగింది. 2022లో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ 71 పరుగులతో గెలిచింది.

1 భారత్‌లో భారత్‌తో టి20ల్లో జింబాబ్వే తలపడటం ఇదే తొలిసారి. గతంలో భారత గడ్డపై జింబాబ్వే 5 టెస్టులు, 19 వన్డేల్లో టీమిండియాను ఎదుర్కొంది.

భారత్: సూర్యకుమార్ (కెప్టెన్), అభిషేక్, సామ్సన్, ఇషాన్ కిషన్, దూబే, పాండ్యా, రింకూ/ తిలక్, అక్షర్, అర్ష్ దీప్, వరుణ్, బుమ్రా.

జింబాబ్వే: రజా (కెప్టెన్), మరుమని, బెన్నెట్, మైర్స్, బర్ల్, మున్‌యోంగా, ముసెకివా, ఇవాన్స్, క్రీమర్, ముజరబాని, ఎన్‌గరవ

## స్పోర్ట్స్

### శ్రీలంక ఖేల్ ఖతం




**కొలంబో:** టి20 ప్రపంచకప్‌కు సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్న శ్రీలంక సొంతగడ్డపై కనీసం సెమీఫైనల్‌కు కూడా చేరకుండానే నిష్క్రమించింది. 'సూపర్ ఎయిట్స్'లో భాగంగా తొలి మ్యాచ్‌లో ఇంగ్లండ్ చేతిలో చిత్తయిన లంక... ఇప్పుడు న్యూజిలాండ్ చేతిలోనూ ఓడింది. ఫలితంగా రెండు పరాజయాలతో సెమీస్ అవకాశాలు కోల్పోయింది. బుధవారం జరిగిన 'గ్రూప్––2' మ్యాచ్‌లో న్యూజిలాండ్ 61 పరుగుల తేడాతో శ్రీలంకపై ఘన విజయం సాధించింది. ఈ గ్రూప్ నుంచి ఇంగ్లండ్ ఇప్పటికే సెమీస్ చేరగా, తాజా విజయంతో కివీస్ అవకాశాలు మెరుగయ్యాయి. శుక్రవారం ఇంగ్లండ్‌తో జరిగే మ్యాచ్‌లో గెలిస్తే కివీస్ కూడా సెమీస్‌లోకి అడుగు పెడుతుంది. ఓడితే శనివారం పాక్, లంక మ్యాచ్ ఫలితం కోసం ఎదురు చూడాల్సి ఉంటుంది. పాక్ ఓడితే కివీస్‌కు చోటు ఖాయమవుతుంది. పాక్ గెలిస్తే అప్పుడు రన్‌రేట్‌లో పోటీ పడాల్సి ఉంటుంది. టాస్ గెలిచిన శ్రీలంక ఫీల్డింగ్ ఎంచుకోగా... ముందుగా బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 268 పరుగులు చేసింది. కెప్టెన్ మిచెల్ సాంట్నర్ (26 బంతుల్లో 47; 2 ఫోర్లు, 4 సిక్స్‌లు), రచిన్ రవీంద్ర (22 బంతుల్లో 32; 3 ఫోర్లు, 1 సిక్స్), కోల్ మెక్‌కోన్‌కీ (23 బంతుల్లో 31 నాటౌట్; 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) కీలక ఇన్నింగ్స్ ఆడగా... ఫిన్ అలెన్ (13 బంతుల్లో 23; 3 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. 9.2 ఓవర్లు ముగిసేసరికి కివీస్ 75/2తో మెరుగైన స్థితిలోనే ఉంది. అయితే లంక బౌలర్లు చెలరేగడంతో 9 పరుగుల వ్యవధిలోనే ఆ జట్టు 4 వికెట్లు కోల్పోయి 84/6కు చేరింది. ఈ దశలో సాంట్నర్, మెక్‌కోన్‌కీ ఆదుకున్నారు. వీరిద్దరు ఏడో వికెట్‌కు 47 బంతుల్లో 84 పరుగులు జోడించి జట్టుకు గౌరవప్రదమైన స్కోరును అందించారు. చివరి 4 ఓవర్లలో న్యూజిలాండ్ 6 సిక్స్‌లు, 4 ఫోర్లతో 70 పరుగులు రాబట్టడం విశేషం. ఆరు వికెట్లు కోల్పోయే సమయానికి 84 పరుగులు చేసిన కివీస్... తర్వాతి వికెట్ భాగస్వామ్యంలో సరిగ్గా అన్నే పరుగులు చేయడం విశేషం. టి20 వరల్డ్ కప్‌లో గతంలో ఏడో వికెట్‌కు అత్యుత్తమ భాగస్వామ్యం 74 పరుగులు (మైక్ హస్సీ, స్టీవ్ స్మిత్ మధ్య 2010లో) కాగా...సాంట్నర్, మెక్‌కోన్‌కీ దీనిని సవరించారు. మహీశ్ తీక్షణ, దుష్మంత చమీర చెరో 3 వికెట్లు పడగొట్టారు. అనంతరం లక్ష్య ఛేదనలో లంక పూర్తిగా తడబడింది. 20 ఓవర్లలో 8 వికెట్లకు 107 పరుగులు చేసి ఓడిపోయింది. ఇన్నింగ్స్ తొలి బంతికే నిసాంక (0) బౌల్డ్ కావడంతో మొదలైన పతనం వేగంగా సాగింది. అసలంక (5), కుశాల్ మెండిస్ (11), పవన్ రత్నాయకే (10), షనక (3) వరుస కట్టి పెవిలియన్‌కు చేరడంతో 10.3 ఓవర్లలో 46 పరుగులకే జట్టు సగం వికెట్లు కోల్పోయింది. ఆ తర్వాత కమిందు మెండిస్ (31; 4 ఫోర్లు), వెలలాగె (29; 2 ఫోర్లు, 1 సిక్స్) పోరాడినా దాని ప్రభావం ఫలితంపై పడలేదు. రచిన్ రవీంద్ర (4/27) లంకను కుప్పకూల్చగా, హెన్రీకి 2 వికెట్లు దక్కాయి. రచిన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది.

ప్రతిఘటన
తెలుగు దిన పత్రిక
గురువారం 26 ఫిబ్రవరి 2026

# హీరోయిన్ షాకింగ్ కామెంట్స్




శ్రీ విష్ణు, నయన్ సారిక జంటగా నటిస్తున్న హిలేరియస్ జాయ్‌రైడ్ 'విష్ణు విన్యాసం'. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ఫిబ్రవరి 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ నయన్ సారిక సినిమా విశేషాలు పంచుకున్నారు. 'ఇందులో చాలా డిఫరెంట్ క్యారెక్టర్ చేశాను. నా క్యారెక్టర్‌కి చాలా షేడ్స్ వుంటాయి. కొంచెం ఫీమేల్ డామినేటింగ్‌గా ఉంటుంది. ఫస్ట్ ఆఫ్‌లో అబ్బాయిలకి కాస్త చిరాకు కలిగిస్తుంది. కానీ దానికి కారణం ఏమిటో సెకండ్ హాఫ్‌లో రివీల్ అయిన తర్వాత ఆ క్యారెక్టర్‌ని అందరూ అర్థం చేసుకొని, ఇష్టపడతారు. టీజర్‌లో చూసిన కొన్ని సీన్స్ క్యారెక్టర్ కోసం కథ కోసం చాలా ఇంపార్టెంట్. ఇద్దరు లెక్చరర్స్ మధ్య జరిగే ప్రేమ కథ. స్టూడెంట్స్, యూత్ చాలా బాగా కనెక్ట్ అవుతారు. ప్రేక్షకులను నవ్వించడం నిజంగా కష్టం. విష్ణుకి ఆ కామెడీ టైమింగ్ చాలా నేచురల్‌గా వచ్చేస్తుంది. ఆయనతో వర్క్ చేయడం వెరీ ఫన్ జర్నీ' అని తెలిపింది. ఇంకా తన డ్రీమ్ ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ.. నాకు రాజమౌళి సినిమాలో పనిచేయాలని ఉంది. ఆయన సినిమాలో చేయడం నా డ్రీం ప్రాజెక్టుగా భావిస్తున్నా అని అన్నారు. ఇంకా మాట్లాడుతూ.. నేను లాయర్ కావాలనుకున్నాను. కానీ నాకు సినిమాలంటే చిన్నప్పటి నుంచి ఇష్టం ఉండేది. ఆ ఇష్టమే నా కెరియర్‌గా మారింది. నటన విషయంలో నేను చాలా హ్యాపీగా ఉన్నాను అని తెలిపింది.



# బ్రహ్మగిరుల్లో నిధి అన్వేషణ

నాగచైతన్య నిధి అన్వేషకుడి పాత్రలో నటిస్తున్న మిథికల్ అడ్వెంచరస్ థ్రిల్లర్ 'వృషకర్మ'. 'విరూపాక్ష' ఫేమ్ కార్తీక్ దండు దర్శకుడు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. ఫస్ట్‌గ్లింప్స్‌ను మార్చి 5న విడుదల చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కొత్త పోస్టర్‌ను పంచుకున్నారు. ఇందులో నాగచైతన్య ఓ చీకటి గుహలో నిలబడి చేతిలో ఆయుధం,క్లైంబింగ్ గేర్‌తో సీరియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. ఈ సినిమాలో నాగచైత్య ట్రెజర్ హంటర్ పాత్రలో కనిపించనున్నారు. బ్రహ్మగిరి పర్వతాల్లో నిధి అన్వేషణ కోసం అతను చేసే సాహసాలు, ఈ క్రమంలో ఆయనకు పరిచమయ్యే ఓ మార్మిక ప్రపంచం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచుతుందని, ఈ సినిమా కోసం నాగచైతన్య ప్రత్యేక శిక్షణ తీసుకొని శారీరకంగా మరింత దృఢంగా తయారయ్యారని మేకర్స్ తెలిపారు. మీనాక్షి చౌదరి, స్పర్శ్ శ్రీవాస్తవ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: అజనీష్ బి లోక్‌నాథ్, నిర్మాతలు: బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ బి, దర్శకత్వం: కార్తీక్ దండు.

# ఎమోషనల్ జర్నీగా 'మేడ్ ఇన్ కొరియా'




ప్రియాంక మోహన్, దక్షిణ కొరియా నటుడు పార్క్ హై-జిన్ ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ చిత్రం 'మేడ్ ఇన్ కొరియా'. తమిళనాడులోని ఒక చిన్న పట్టణానికి చెందిన శెన్బాకి దక్షిణ కొరియాకు వెళ్లాలని గొప్ప కల ఉంది.ఆ కల నిజమవుతున్న ప్రయాణాన్ని చూపించే ఈ సినిమా మార్చి 12న నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది. ఈ సందర్భంగా దర్శకుడు రా.కార్తిక్ మాట్లాడుతూ.. "కొరియన్, తమిళ సంస్కృతుల మధ్య ఉన్న చారిత్రక అనుబంధాలు నాకు ఎంతో ఆసక్తిని కలిగించాయి. అదే ప్రేరణతో ఈ కథను రూపొందించాను. 'మేడ్ ఇన్ కొరియా' హత్తుకునే స్లైస్-ఆఫ్-లైఫ్ చిత్రం. భాషల్ని దాటి ప్రపంచ సంస్కృతులను కలుపుతున్న కథలను ప్రోత్సహించిన నెట్‌ఫ్లిక్స్‌కు ధన్యవాదాలు' అన్నారు. తన పాత్ర గురించి ప్రియాంక మోహన్ మాట్లాడుతూ.. "శెన్బా కలలు ఆశ్చర్యం, ఆసక్తి నుంచి పుట్టినవి. కథ మొదట వినగానే నాకు ఆ పాత్రతో బలమైన అనుబంధం ఏర్పడింది. నెట్‌ఫ్లిక్స్ చిత్రంలో భాగం కావడం మరింత ప్రత్యేకంగా అనిపిస్తోంది' అన్నారు. కాగా.. ఈ చిత్రంలో ప్రియాంక మోహన్ 'శెన్బా' పాత్రలో కనిపిస్తూ ఎమోషనల్ జర్నీని ఎంతో సహజంగా ఆవిష్కరించింది. 'స్క్విడ్ గేమ్' ఫేమ్ దక్షిణ కొరియా నటుడు పార్క్ హ్యా-జిన్‌తో పాటు నో హో-జిన్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

# జాగ్రత్త పడకపోతే ఏమీ మిగలదు!



'దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి' అనే మాట చిత్ర పరిశ్రమలో బాగా వినిపిస్తుంటుంది. ప్రత్యేకించి హీరోయిన్ల విషయంలో ఈ మాటని ఇంకాస్త ఎక్కువగా వాడుతుంటారు. హీరోయిన్ తమన్నా కూడా ఇదే విషయాన్ని ఫాలో అవుతున్నారు. "నటీనటులకు దూరదృష్టి అవసరం. లేదంటే మనకంటూ చివరకు ఏమీ మిగలదు?" అని చెబుతున్నారామె. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తమన్నా ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ గురించి మాట్లాడుతూ-- "నేను ఇండస్ట్రీకి వచ్చిన తొలి రోజుల్లో నా ఆర్థిక వ్యవహారాలన్నీ మా నాన్నగారే చూసుకునేవారు. రియల్ ఎస్టేట్, జ్యువెలరీ బిజినెస్ వంటి వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టడం నేర్పించడంతోపాటు మార్గనిర్దేశం చేశారు.ప్రస్తుతం నేను రియల్ ఎస్టేట్, నగల వ్యాపారాలతోపాటు ఇతర రంగాల్లో పెట్టుబడులు పెట్టాను. భవిష్యత్తులో అవే నాకు ఉపయోగపడతాయి. ఇండస్ట్రీలో ప్రతి శుక్రవారం ఒకరి తలరాత మారిపోతూ ఉంటుంది. అందుకే అవకాశాలు ఉన్నప్పుడే సంపాదించిన డబ్బును సరైన మార్గాల్లో ఆదా చేసుకోవాలి. గ్లామర్ ఉన్నప్పుడే భవిష్యత్తు కోసం పెట్టుబడులు పెట్టాలి. లేదంటే చివరకు ఏమీ మిగలదు. కెరీర్ ముగిశాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే... ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుస అవకాశాలతో దూసుకెళుతున్నారు తమన్నా. 'వ్వాన్: ఫోర్స్ ఆఫ్ ది ఫారెస్ట్, రేంజర్, ఐపీఎస్ మారియా, వి. శాంతారామ్, రాగిణి 3, నో ఎంట్రీ 2, బోలే చూడియా' వంటి హిందీ సినిమాలు ఆమె చేతిలో ఉన్నాయి.




# రెండో రిలీజ్‌లో కూడా రెచ్చిపోతున్న 'అతడు'

సూపర్ స్టార్ మహేష్ బాబు సినీ ప్రస్థానంలో క్లాసిక్ చిత్రాలలో ఒకటిగా నిలిచిపోయిన వాటిలో 'అతడు' ఒకటి. 2005లో విడుదల అయిన ఈ మూవీ బాక్స్ ఆఫీస్ దగ్గర పెద్ద నెంబర్లను రాబట్టలేకపోయినా ఎంతో మంది ప్రేక్షకుల హృదయాలను మాత్రం గెలుచుకుంది. గత కొద్దికాలంగా తెలుగు సినిమా పరిశ్రమకు సంబంధించిన ఎన్నో సినిమాలను రీ రిలీజ్ చేస్తున్నారు. అలాగే రీ రీ రిలీజ్ లు కూడా చేస్తున్నారు. అందులో కొన్ని సినిమాలకు మంచి కలెక్షన్లు దక్కుతున్నాయి. ఇక మహేష్ నటించిన 'అతడు' సినిమాను కూడా కొంతకాలం క్రితం రీ రిలీజ్ చేశారు. అప్పుడు ఈ క్లాసిక్ కి మంచి కలెక్షన్లు వచ్చాయి. ఇక ఇప్పుడు ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 28వ తేదీన రీ రీ రిలీజ్ చేయనున్నారు. దానికి కూడా అద్భుతమైన రెస్పాన్స్ జనాల నుండి లభిస్తుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన టికెట్ బుకింగ్స్ బుక్ మై షో లో ఓపెన్ అయ్యాయి. ఇలా ఓపెన్ అయ్యాయో లేదో అలా ఈ సినిమా ట్రేండింగ్లోకి వచ్చేసింది. మహేష్ అభిమానులు ఈసారి కూడా 'అతడు' గట్టిగానే వసూళ్లను రాబడుతుందని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో త్రిష హీరోయిన్గా నటించగా మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వం వహించాడు. సోనూసూద్, ప్రకాష్ రాజు, కోటా శ్రీనివాసరావు, బ్రహ్మానందం, సునీల్, అజయ్ తదితరులు ముఖ్యపాత్రల్లో నటించిన ఈ సినిమాకు మణిశర్మ సంగీతం అందించాడు. జయభేరి బ్యానర్లో ప్రముఖ నటుడు మురళీమోహన్ ఈ చిత్రాన్ని నిర్మించాడు.

PRINTED AND PUBLISHED BY KANUGULA SRINIVAS ON BEHALF OF VIPLAV MEDIA PVT. LTD. AT M/S SMIL YS ONLINE, H-NO : 6-7-48 VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY DIST, TELANGANA - 500070 AND PUBLISHED AT VIPLAV MEDIA PVT LTD. H-NO: 18-7-496 KANDIKAL GATE, CHARMINAR, HYDERABAD, TELANGANA - 500053. CEO & CHEIF EDITOR: VANGA NAGARAJU, EDITOR: VANGA VIPLAV. UDYAM- TS-02-0308842 PHONE NO: +919394517067, +918499094183.